ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

## దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్దం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి.

# కనుమరుగు అవుతున్న చారిత్రక కట్టడాలు





అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖునికి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మతమై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్చాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలో మీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్దికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్తూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించబడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్తూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్పతనం.

రామ కిష్టయ్య సంగన భట్ల

# కలం కదిలిస్తూ గళం వినిపించిన మహారథి



సంపన్న కుటుంబంలో జన్మించారు. ఆర్థిక దుస్థితికి లోనయ్యారు. తెలంగాణాకు వలస పోయారు. బంజరు భూముల్లో వ్యవసాయం చేశారు. తోబుట్టువులకు వివాహాలు జరిపించారు. సాహిత్యంపై వున్న మక్కువతో పాత్రికేయరంగంలోకి అడుగు పెట్టారు. 'క్విట్ ఇండియా' అంటూ గోడల మీద రాశారు. రజాకార్ల వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. పోలీసుల దృష్టిలో పడ్డారు. మద్రాసు పారిపోయారు. చిత్రరంగంలో కాలు మోపారు. అంచెలంచెలుగా ఎదిగారు. ఒక సినిమాకు రచన చేయటం కోసం నాలుగు సినిమాలను తిరస్కరించారు మహారథి.మహారథి పూర్తి పేరు త్రిపురనేని బాల గంగాధరరావు. వీరు 1930 ఏప్రిల్ 20న జన్మించారు. కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా, పసుమర్రు గ్రామం వీరి జన్మస్థలం. తల్లి పుణ్యవతి, తండ్రి సత్యనారాయణ. జమీందారీ కుటుంబాన్ని తలపించే సంపన్న కుటుంబం. ప్రాథమిక విద్య పసుమర్రులోనే పూర్తి చేశారు. బాల్యం నుంచి సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. భారత, భాగవత, రామాయణ, అష్టాదశ పురాణాలను ఔపోసన పట్టారు. అక్కడితో ఆగకుండా కలం పట్టి 'ఖాదర్' అనే కలం పేరుతో గేయాలు, పద్యాలు రాసేవారు. తండ్రి హఠాత్తుగా మరణించటంతో చదువుకు స్వస్తి చెప్పక తప్పలేదు. 14వ ఏట, మూటా, ముల్లె సర్దుకుని నిజామాబాదు జిల్లా, ధర్మారంకు మకాం మార్చారు. అక్కడ బంజరు భూముల్ని ఆక్రమించుకుని వ్యవసాయం ప్రారంభించారు. అయిదేళ్లకు పైగా వ్యవసాయం చేస్తూ తోబుట్టువులకు వివాహాలు జరిపించారు. 1947లో హైదరాబాదుకు వచ్చి వాటర్ వర్క్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా చేరారు. కొద్ది రోజుల తర్వాత 'దక్కన్ రేడియో'లో అనౌన్సర్‌గా కొనసాగారు. రాత్రిళ్ళు 'జమీన్ రైతు' పత్రికలో పనిచేసేవారు. సాహిత్యం పట్ల మక్కువ, విప్లవభావాలు కలిగిన వ్యక్తి కావటం వల్ల 'క్విట్ ఇండియా' నినాదాలు గోడలపైన రాసేవారు. తీరిక సమయాల్లో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. రజాకార్లకు వ్యతిరేకంగా వ్యవహరించటంతో పోలీసుల జాబితాలోకి ఎక్కారు. మళ్ళీ మూటా, ముల్లె సర్దుకుని మద్రాసు చెక్కేశారు. మూడేళ్ళు అజ్ఞాతంలో గడిపారు. ఆ తర్వాత విజయవాడకు వచ్చారు. సర్వోదయ ప్రెస్సులో కొంతకాలం పనిచేశారు. వారి బంధువు త్రిపురనేని గోపీచంద్ 'పాలేరు' అనే సినిమా నిర్మిస్తుంటే, దానికి ప్రొడక్షన్ మేనేజరుగా పని చేశారు. ఆ సినిమా మధ్యలోనే ఆగిపోవటం, మహారథి హైదరాబాదుకు వచ్చి మళ్ళీ ఆకాశవాణిలో చేరటం జరిగాయి. అక్కడ స్థిరపడే అవకాశాలు కన్పించాయి. నీలం సంజీవ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినపుడు రేడియో వ్యాఖ్యానం వినిపించింది మహారథియే.ఆ ఉద్యోగం రుచించక మళ్ళీ మద్రాసు వెళ్ళారు. యన్.టి.ఆర్.తో పరి చయం కావటం, 'మనదేశం' చిత్రానికి కెమేరామెన్‌గా రంగప్రవేశం చేయటం జరిగాయి. అనువాద రచయితగా అవకాశం వచ్చింది. 'నావ గంగ సేమై' అనే తమిళ చిత్రాన్ని 'యోధాను యోధులు' చిత్రం గా రూపొందిస్తుంటే దానికి అనువాద రచయితగా పనిచేశారు. 'సతీ అరుంధతి' అనే చిత్రానికి సంభాషణలు రాసే అవకాశం అంది వచ్చింది. దానికి మాటలు రాస్తున్న సమయంలోనే నిర్మాత దూండీ నిర్మించే 'బందిపోటు' చిత్రానికి స్క్రిప్టు అందించే అపూర్వ అవకాశం వచ్చింది. రెండే రెండు రోజుల్లో ఆ చిత్రానికి స్క్రిప్టు అందించి మహారథి రికార్డు సృష్టించారు. సతీ అరుంధతి సినిమా కన్నా బందిపోటు చిత్రం ముందుగా విడుదలై మహారథి ప్రతిభా పాటవాలను చిత్రరంగానికి తెలియజేసింది. ఆ తర్వాత 'కంచుకోట', 'రణభేరి', 'పెత్తందార్లు', 'దేశోద్ధారకులు', 'పాడిపంటలు', 'దేవుడు చేసిన మనుషులు', 'సింహాసనం' లాంటి గుర్తింపు పొందిన చిత్రాలకు రచనలు అందించారు. దీర్ఘకాలంగా ప్రేక్షకుల్ని ఊరించి, ఉసూరుమనిపించింది అల్లూరి సీతారామరాజు పాత్ర. దాన్ని నిర్మించటానికి యన్.టి. ఆర్. కూడా ప్రయత్నించి విఫలమయ్యారు. అలాంటి చిత్రాన్ని నిర్మించటానికి హీరో కృష్ణ ముందుకు వచ్చి, ఆ చిత్రానికి స్క్రిప్టు అందించే బాధ్యతను మహారథికి కట్టబెట్టారు. ఆ సినిమా రచన కోసం ఆయన అవస్థలు పడటమే కాక, నిష్ఠగా కూడా పనిచేశారు. చింతపల్లి అడవుల్లో వుంటూ, తెల్లవారుజామునే లేచి నదీ స్నానం చేసి, కలం పట్టుకునేవారట. ఆ సినిమాకు పని చేస్తున్న కాలంలో మహారథికి పలు చిత్రాల్లో రచన చేయటానికి అవకాశాలు వచ్చా యట. వాటిని వదులుకొని సీతారామరాజు చిత్రం పూర్తి చేశారు. "ఈ మట్టిలో మట్టినై, నీటిలో నీటినై, నా ప్రజల ఊపిరిలో ఊపిరినై, నా జాతి జనులు పాడుకునే సమర గీతాన్నై, సామ్రాజ్యవాద శక్తుల్ని గెలుస్తాను, స్వతంత్ర జయభారత కేతనంగా నిలుస్తాను" అనే డైలాగులు ప్రేక్షకుల నరనరాల్లోను నాటుకు పోయాయి. అల్లూరి సీతారామరాజు పాత్రధారి హీరో కృష్ణ వెంట రచయిత మహారథి పలికించిన డైలాగులు ఇవి.రాశి కన్నా వాసికి ప్రాధాన్యత ఇవ్వటం మహారథి అభీష్టం. అందుకే 40 ఏళ్ల సినిమా జీవితంలో 52 సిని మాలకు మాత్రమే రచనలు అందించారు. రచయితగా, అనువాద రచయితగానే సరిపెట్టుకోకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా కూడా పని చేసి, శివాజీ గణేశన్ నటించిన రెండు చిత్రాలకు డబ్బింగ్ చెప్పి ప్రేక్షకుల్ని మెప్పించారు. మరెందరికో డబ్బింగ్ చెప్పటానికి ఆయన వెనుకాడలేదు. స్క్రీన్ ప్లే రాయటంలో వారికున్న పట్టు మరొకరికి లేదని చిత్ర పరిశ్రమలో ప్రతీతి. అనేక భాషా చిత్రాలను పరిశీలించి, పరిశోధించి స్క్రీన్ ప్లే పద్ధతులు గమనించి కలం కదిలించేవారు. "మంచిని పెంచాలి" అనే చిత్రంతో మహారథి దర్శకునిగా కొత్త అవ తారమెత్తారు. అయితే, ఆ సినిమా పరాజయం మూట కట్టుకో వటంతో ఆ తర్వాత ఆ మార్గానికి మళ్ళీ వెళ్ళలేదు. యుక్త వయసు లో అబ్బిన రాజకీయం 1977 నాటికి ఆయన్ని ప్రత్యక్ష రాజ కీయా ల్లోకి దించింది.అయినా కూడా రాజకీయాలకు దూరంగా జరగలేదు. 2005లో "త్రిలింగ ప్రజా ప్రగతి" పేరుతో ఒక పార్టీని స్థాపించారు. దానికి గుర్తింపు రాక ముందే కాలగర్భంలో కలిసిపోయింది. ఏ వ్యక్తి రాయ నటు వంటి లేఖ ఒకటి 2011 మార్చిలో రాసి భద్రపరచారట. తను తుది శ్వాస వదిలాకే, ఆ ఉత్తరాన్ని చదవమని కుటుంబ సభ్యు లకు చెప్పారట. "తన భౌతికకాయాన్ని గాజుపెట్టెలో పెట్టవద్దని, మూడు రోజులు పోయిన తరువాత దహన సంస్కారాలు జరపవ ద్దని, మం చి తిథి సమయంలో ఆ పని చేయా"లని ఆ లేఖలో రాసిన మహారథి 2011 డిసెంబరు 23న ఈ లోకాన్ని వదిలారు.

దాసరి ఆళ్వారస్వామి

# తల వంచని వీరుడు..

# అలుపెరుగని యోధుడు తాంతియా



తాంతియా తోపే గా ప్రసిద్ధి చెందిన మరాఠా నాయకుడు రామచంద్ర పాండురంగ తోపే ధైర్యవంతుడైన స్వాతంత్ర్య సమర యోధుడు.తాంతియా తోపే ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం 1857 భారత తిరుగు బాటులో ప్రముఖ పాత్ర వహించాడు. అధికారిక సైనిక శిక్షణ లేనప్పటికీ, తాంతియా టోపే అత్యు త్తమ, అత్యంత ప్రతిభావవంతమైన తిరుగు బాటుకు జనరల్‌గా వ్యవహరించాడు. తాంతియా అంటే కమాండింగ్ అధికారి అని అర్థం. పేరుతో తోపేగా పెనవేసుకు పోయింది. తాంతియా తోపే (16 ఫిబ్రవరి 1814- 18 ఏప్రిల్ 1859) అసలు పేరు రామచంద్ర పాండిరంగ తోపే.. రామచంద్ర పాండిరంగ యావల్క ర్‌గా మరాఠీ దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలో నాసిక్ సమీపంలోని యోలా పట్టణంలో జన్మించాడు. పాండు రంగరావు తోపే, రుఖ్మా బాయి దంపతులకు ఏకైక కుమారుడు. మరాఠా సమాఖ్య మాజీ పేష్వా (పాలకుడు) బాజీ రావు, ఆయన దత్తపుత్రుడు నానా సాహెబ్ తిరుగుబాటులో కీలక పాత్ర పోషించారు. 1851లో లార్డ్ డల్హౌసీ నానా సాహిబ్‌కు ఆయన తండ్రి పెన్షన్‌ను రద్దు చేయడంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తాంతియా మొదటి పోరాటం ప్రారంభించాడు. మే 1857లో నానా సాహిబ్ అధికారాన్ని స్థాపించాడు. గ్వాలియర్‌ను ఆక్రమించడానికి రాణి లక్ష్మీ బాయితో చేరడానికి కల్పికి మారాడు. కాన్పూర్‌ను ఆంగ్లేయుల నుండి హస్తగతం చేసుకున్న తర్వాత ఝాన్సీ రాణి లక్ష్మీభాయితో చేతులు కలిపాడు. ఆమెతో కలిసి గ్వాలియర్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నాడు. గ్వాలియర్ దళం మద్దతుతో నానా సాహిబ్‌ను పీష్వాగా ప్రకటించాడు. తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే ముందు అతను హ్యూ హెన్రీ రోస్, 1వ బారన్ స్ట్రాత్‌నైర్న్ చేతిలో ఓడిపోయాడు. అయితే యుద్ధంలో రాణి లక్ష్మీ బాయి మరణించింది. తర్వాత బ్రిటిష్ వారు గ్వాలియర్ లో తమ పాలనను విస్తరించారు. యుద్ధంలో ఓటమి బ్రిటీష్ వారితో పోరాడటానికి భారీ శక్తిని సృష్టించడానికి దారితీసింది. తోపే భారతదేశంలోని అనేక కోటలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించాడు. కల్పిలో ఆయుధాల తయారీ కేంద్రాన్ని స్థాపించాడు. గ్వాలియర్ యుద్ధంలో ఓడిపోయిన తర్వాత నర్మదా ప్రాంతాలలో, ఖాందేశ్, రాజస్థాన్‌లలో విజయ వంతమైన గెరిల్లా పోరాటాన్ని ప్రారంభించాడు. బ్రిటీష్ వారికి వనరుల కొరత ఉందని తెలుసు కున్న అతను దానిని సద్వినియోగం చేసుకుని, తన విప్లవ కార్యకలాపాల్లో పాలు పంచుకుంటూ మొత్తం 150 యుద్ధాలు చేశాడు. బ్రిటిష్ వారు పరోన్ అడవిలోని తన శిబిరంలో నిద్రిస్తున్నప్పుడు తోపేకు నమ్మకమైన స్నేహితుడు నార్వార్ చీఫ్ మాన్ సింగ్ చేసిన ద్రోహం వల్ల పట్టుబడి, శివపురికి తీసుకెళ్ల బడ్డాడు. ఏప్రిల్ 18, 1859న ఉరిశిక్ష విధించబడగా, తోపే తనపై వచ్చిన ఆరోపణలను అంగీకరిం చాడు. తోపే జ్ఞాపకార్థం మధ్య ప్రదేశ్‌లోని శివపురి పట్టణంలో ఆయనను ఉరితీసిన ప్రదేశంలో తాంతియా తోపే విగ్రహం ఉంది.

# త్రాగునీరు లేక కూనవరం

# గ్రామం విలవిల



**వరదల్లో కొండెక్కిన.. త్రాగునీరు..?**
**పట్టించుకోకుండా ఉన్న నాయకులు..**
**అధికారులు..?**
**గత వరదలు కానించి ఇవే తిప్పలు..?**

**కూనవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**నదుల మధ్య ఊరు తాగటానికి నీళ్లు కరువు తాగడానికి నీళ్లు లేక కూనవరం గ్రామ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు.పక్కనే ఇటు శబరి అటు గోదావరి నీళ్లు పొలాలకు పెడుతున్నట్టు? గోదారి నీళ్ళు ప్రజలకు బురదతో సప్లై చేస్తున్నారు. ఈ నీళ్లను ఫిల్టర్ చేస్తానికి కూడా సంబంధిత అధికారుల దగ్గర నిధులు లేవా? ఎన్నో కిలోమీటర్ల దూరం ఉంటే నీళ్లు కరువు గాని పక్కనే ఉన్న గోదారిలో శబరి నదుల్లో నీరు ఉన్న అవి ఫిల్టర్ చేసి ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం కనపడుతుంది. ఎదురుగా ఉన్న రుద్రంకోట గ్రామానికి సంబంధిత గ్రామ పంచాయతీ నిధులతో తాగునీటి సౌకర్యం కల్పించారు. మరి కూనవరం గ్రామానికి నిధులు లేవా లేక నాయకుడు లేరా అడిగేవాడు లేరా? ఎన్నికల సమయంలో కూడా ప్రజలకు తాగటానికి నీళ్లు కూడా అందించలేని నాయకులు ఉన్నారా ఎవరికి ఓటు వేయాలి ఇది ఇప్పటి సమస్య కాదు గత వరదలు కానించి మంచినీరు లేక కూనవరం గ్రామ ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. అప్పుడప్పుడు ఎవరో ఒకదాత నీళ్ల దానం చేస్తే ఈ తాగునీటి సమస్య తగ్గుతుందా శాశ్వత పరిష్కారం లేదా? ముంపు గ్రామం అని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొండెక్కించారా..? అదే కారణమైతే ఆ పరిహారం ఏదో పడేస్తే పోతాం కదా అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం మంచినీరు కూడా అందించలేని ప్రజా వ్యవస్థలను ఏమనాలి కిలోమీటర్ల దూరం కాదు కదా పక్కనే ఉన్న శబరీ గోదావరి నుంచి కనీసం తాగునీరు కూడా అందించలేని వ్యవస్థలు మనకు అవసరమా...? ఓట్ల కోసం గూటి గూటికి తిరిగే నాయకులు ప్రజల మంచినీటి సమస్య కనబడట్లేదా ఓట్ల ఆడగటానికి ఇబ్బంది అనిపించట్లేదా..? పరిహారం ఎలాగా ఇప్పించలేరు కనీసం నిధులు సమీకరించి నీళ్లు కూడా ఇప్పించలేని పరిస్థితి అధికారుల్లోని నాయకుల్లోనే కనబడుతుంది. ఎన్నికల కాలంలోనే ఇలా పట్టించుకోకపోతే ఎన్నికలు అయిపోతే ఎవడి కర్మకు వాడిని వదిలేస్తారా? గోదారి రేవు పాట 80 లక్షల ఆదాయం సమకూర్చిన అందులో40 లక్షల భాగంలోను నిధులతో కొంత మంచి నీటికి ఖర్చు పెట్టలేరా గ్రామపంచాయతీ ఇంటి పన్నులు ప్రభుత్వ నిధులు ఏమీ రావట్లేదా సంవత్సరాల తరబడి సమస్యను సాగదయడమేనా..? మండల కేంద్రంలోని మంచినీటి కొరత తీవ్ర స్థాయి లో ఉంటే చుట్టుపక్కల గ్రామాల పరిస్థితి ఏమిటి? వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగడానికి రాజకీయ పార్టీలను మంచి నీటి సమస్య తీర్చుతామని లిఖితపూర్వకంగా రాసిచ్చిన వారికి ఓటు వేస్తామని ప్రజలు నిర్ణయం తీసుకోవాలి ఆ విధంగానైనా సమస్యకు పరిష్కారం దొరకవచ్చు కనుక ఈ దిశగా గ్రామస్తులు ఆలోచించాలి. ఈ విధంగానైనా నాయకులు అధికారులు కూన వరం గ్రామానికి మంచి నీళ్లు అందించాలని నిర్ణయం తీసుకుంటారేమో చూద్దాం.. ప్రజా సమస్యలను గాలి వదిలేసిన ప్రజాప్రతినిధులను ఇప్పటికైనా ప్రజలు చరమగీతం పాడితే భవిష్యత్తు బాగుంటుంది.

## పేపరు మిల్లు యాజమాన్యం

# నిరంకుశ వైఖరి విడనాడాలి



**రాజమహేంద్రవరం. ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**రాజమండ్రి పేపర్ మిల్ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి వేతన ఒప్పందం వెంటనే చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, పేపర్ మిల్లులోని 10 కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం పేపరు మిల్లు కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ పేపరు మిల్లులో కార్మిక సంఘాలు చట్ట " బద్ధంగా చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరుకుందని తెలిపారు. ఎపి పేపరు మిల్లులో ప్రతి రెండేళ్లకు కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించి మూడున్నరేళ్లకోసారి వేతన ఒప్పందం చేసుకోవాల్సిన యాజమాన్యం గత 42 నెలలుగా పూర్తి భిన్నంగా వ్యవహరించిందని వివరించారు. చివరి వేతన ఒప్పందం 2020 జూన్లో ముగిసినప్పటి కీ ఇప్పటికీ వేతన ఒప్పందం చేయలేదని, కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలకు ఆటం కాలు సృష్టించిందని తెలిపారు. కోర్టులను సైతం తప్పుదారి పట్టించేలా కార్మికుల గుర్తింపు సంఘాలను రద్దు చేసేందుకు యత్నించిదని అన్నారు. యాజమాన్యం అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలను కార్మిక సంఘాలు సంఘటితంగా ప్రతిఘటించాయని తెలిపారు. కార్మిక శాఖ ఉన్నతాధికారులు వేతన ఒప్పందం చేసుకోవాలని సూచించినప్పటికీ యాజమాన్యం ఆ దిశగా చొరవ చూపలేదన్నారు. 12వ తేదీన జరిగిన చర్చలలోనూ మొండిగా వ్యవహరించిదని తెలిపారు. కార్మిక సంఘాల జెఎసి జిల్లా కలెక్టరుకు విన్నవి ంచుకోవటంతో యాజమాన్యాన్ని చర్చలకు పిలిచారని, ఆ చర్చలకు సైతం గైర్హాజరయా ్యరని అన్నారు. యాజమాన్య ప్రతినిధుల స్వప్రయోజనాలకోసం కార్మికులను బలిచేయట0 తగదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దిగిరావాలని ఆ దిశగా ఉన్నతాధికా రులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఐఎన్‌టియుసి అధ్యక్షులు జెవై దాసు, సిఐటియు అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఎఐటియుసి కార్యదర్శి కృష్ణ, ఎస్‌డబ్ల్యూఏ నాయకులు కస్సే రాజేష్,సమైక్య కార్మిక సంఘం నాయకులు బి.మురళి, యునైటెడ్ యూనియన్ సుబ్రహ్మణ్య నాయుడు,ఎంప్లాయిస్ యూనియన్ సత్తిరాజు, వైస్సార్ యూనియన్ శ్రీనివాసరెడ్డి, బిఎంఎస్ నాయకులు పి.వీరబాబు,జేఏసీ నాయకులు హరిబాబు,శ్రీను మాట్లాడుతూ వేతన ఒప్పందం కోసం కార్మిక సంఘాలు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో 40 సార్లు సమావేశాలు జరిగాయని తెలిపారు. యాజమాన్యం మొండి వైఖరి కారణంగా ఎటువంటి సమస్యలూ పరిష్కారం కాలేదని తెలిపారు. కార్మికులకు అధిక మొత్తంలో వేతనాలు చెల్లిస్తున్నట్లు యాజమాన్యం చేసిన వాఖ్యలను ఖండించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.9000, సీనియర్ పర్మినెంట్ కార్మికులకు సైతం రూ.30,000 వేతనం మించడంలేదన్నారు. గడిచిన 16 రోజులుగా కార్మికులు ఎండలోనే నిరసన తెలుపుతున్నారని తెలిపారు.యాజమాన్యం సమస్యలను పరిష్కరించకపోగా రెచ్చగొట్టేవిధంగా వ్యవహరిస్తుందని తెలిపారు.ఎపి పేపరు మిల్లు అభివృద్ధిలో భాగస్వాములైన కార్మికులను యాజమాన్యం దొంగలుగా చూడటం బాధాకరమని అన్నారు. ఇటువంటి యాజమాన్యాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరిలో సీతారాముల కళ్యాణం



**విఆర్,పురం,ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**ంగరంగ వైభవంగా శ్రీ సుందర సీతారామచంద్రస్వామి కళ్యాణం శ్రీరామగిరిలో వేద సంప్రదాయ కయుక్తంగా జరిగింది. కళ్యాణ మండపంలో కళ్యాణ తంతు నిర్వాహించారు. ఈ ప్రధాన ఘట్టాన్ని ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు, నిర్వహించారు గ్రామ పెద్దలు అధికారులు అశేష జన వాహినీమధ్య చూడముచ్చటగా జరిగిన సీతారాముల కళ్యాణం చూడడానికి రెండు కళ్ళు చాలలేదు అని చెప్పడం అతియోశక్తి కాదు.. శ్రీరామగిరి సీతారామ కళ్యాణం చూడడానికి సూర్యుడు కూడా వచ్చినట్టు ఉన్నాడు. అందుకే ఎండలు మండిపోయాయి. ఎండలు ఎంత ఎక్కువగా ఉన్నాయో భక్తులలో భక్తి కూడా అంతగా పెరిగింది. తీవ్రమైన ఎండను కూడా లెక్క చేయక భక్తులు సీతారాముల కళ్యాణం చూడడానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణ మండపంలో ప్రతీ ఏటా భక్తులకు కుర్చీలు వేసేవారు. ఈ ఏడూ కుర్చీలు లేకపోవడంతో కళ్యాణం చూడటానికి ఇబ్బంది పడ్డారు. దేవాదాయశాఖ,నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. చిన్న పిల్లలు, మహిళలు, 50 ఏళ్ళు పై బడినవారు ఇబ్బంది పడ్డారు. కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేరాని భక్తులు చర్చించు కున్నారు.విఆర్ పురం మండలం శ్రీరామగిరి గ్రామములోమి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే భక్తులకు సేద తీర్చుటకు బెల్లం మిరియాల పానకం భక్తులకు అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ కార్యకర్తలు కామేశ్వరరావు మరియు ముత్యాల చక్రపాణి మండల కమిటీ సభ్యులు పవన్ దాతలు జగదీష్ నాయుడు జువెలరీ షాప్ యజమాని మండల ధర్మ ప్రచారక్ ముత్యాల శ్రీరామ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగినది రంపచోడవరం డివిజన్ చింతూరు సబ్ డివిజన్ విఆర్ పుర మండల ప్రచారక్ ఎం శ్రీరామ కృష్ణయ్య పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ రాజమండ్రి రూరల్ అభ్యర్థిగా దుగ్గిరాల శ్రీదేవి

**-రైతు చైతన్యం-యువజన పోరాటం**
**-ఇదే మా పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ నినాదం**
**మీడియాతో రూరల్ అభ్యర్థి దుగ్గిరాల శ్రీదేవి**



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**బోడే రామచంద్ర యాదవ్ స్థాపించిన భారత యువజన చైతన్య పార్టీ (బీసీవై) తరుపున రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తున్నట్లు అభ్యర్థి దుగ్గిరాల శ్రీదేవి వెల్లడించారు. స్థానిక సమస్యలపట్ల అవగాహన ఉన్న తనకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. తూర్పు రైల్వే స్టేషన్ సమీపంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దుగ్గిరాల శ్రీదేవి మాట్లాడుతూ తమ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ముఖ్యంగా యువతకు స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తామని, విలువలతో కూడిన విద్య అందిస్తామని,ప్రతి రైతుకు అండగా నిలిచి వ్యవసాయం పండుగ అని నిరూపించేందుకు తమ పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ ఇప్పటికే పలు కార్యక్ర మాలు చేపట్టారని తెలిపారు. ఆయన ఇప్పటికే మెగా జాబ్ మేళా నిర్వహించి యువతకు 50 వేల సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వచ్చేలా చేశారని గుర్తు చేశారు.రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రతి సమస్యపై తనకు అవగాహన ఉందని,వర్షం ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం, కాలువల నిర్మాణం, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. మహిళలు రాత్రి 7.30 గంటల సమయంలో ఒంటరిగా బయటకు రావడానికి భయపడే పరిస్థితులు నెలకొన్నాయని, వారికి భద్రత కల్పించడానికి కృషి చేస్తానని దుగ్గిరాల శ్రీదేవి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రాధా న్యత ఇస్తామ న్నారు. ఇంటింటి ప్రచారానికి వెళుతున్న సమయంలో మహిళలు ఎంతగానో ఆదరిస్తున్నా రని, మహిళల సమస్యలు మహిళలకే తెలుస్తా యని అందుకే మద్దతు ఇస్తామని అంతా చెప్ప డం తనకు సంతోషంగా కలిగిస్తోందన్నారు. ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య,అమ్మాయిలకు ఉన్నత విద్య కూడా ఉచితంగా అందిస్తా మని తమ మ్యానిఫెస్టో లో ప్రకటించారని ఆమె చెప్పారు. బీసీ,ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రైతుకు ఉచితంగా ఒక ఆవును ఇస్తామని మ్యానిఫెస్టోలో ఉందన్నారు. వైద్యం, దేవాలయాల పరిరక్షణ, కార్మికులకు, పోలీసులకు అండగా ఉంటామని, మీడియాకు పెన్షన్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని తాము అధినేత బోడే రామచంద్ర యాదవ్ నిర్ణయించారని తెలిపారు.

తన వ్యక్తి గత వివరాలు తెలియచేస్తూ తనకు క్లాసికల్ డ్యాన్స్ వచ్చని, ఆలయ నృత్యంద్వారా భగవంతుని సన్నిధిలో ఆరాధన చేస్తున్నట్లు దుగ్గిరాల శ్రీదేవి తెలిపారు. ఈ నెల 19వ తేదీన లేదా 20వ తేదీన నామినేషన్ వేస్తానని చెప్పారు. ఇప్పటికే ఉన్న పార్టీలతో విసిగిపోయిన ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు.

## శ్రీ కృష్ణుడు ఆలయం నందు ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట రంగా బొమ్మ సెంటర్లో గల శ్రీకృష్ణుడి ఆలయమునందు శ్రీరామనవమి వేడుకలు బుధవారం శ్రీకృష్ణుడు ఆలయ వ్యవస్థాపకులు మేడిద మాధవ కృష్ణారావు (బాబ్జి)–సత్యవతి ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవం కాళీపట్నం తూర్పు గ్రామ సర్పంచ్ మేడే సౌజన్య–ప్రభాకర్ రావు దంపతులు పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## తంగళ్ళగూడెం రామాలయంలో

# శ్రీరామనవమి వేడుకలు



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ పంచాయితీ తంగెళ్ల గూడెంలో శ్రీ రామాలయం నందు (36వ వార్షికోత్సవం) శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం బుధవారం శ్రీ సీతారామ యువజన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తంగళ్ళ భాస్కరరావు, తంగళ్ళ బాలాజీ, తంగళ్ళ నాగ వెంకట సత్యనారాయణ, వెండ్రా గోపాలం, పాటి శుక్లాచార్యులు, గుబ్బల కృష్ణారావు, జోగి శ్రీను, సీలా బోయిన రమేష్, దొంగ త్రిమూర్తులు మరియు పూరజనులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు మండలం బగేశ్వరం వాస్తవ్యులు కుక్కల రాంబాబు–లక్ష్మీ దుర్గ భవాని దంపతులకు శ్రీ స్వామి వారి కళ్యాణ మాసం అత్యంత వైభవముగా జరిపారు కళ్యాణమునకు ముందు శ్రీ స్వామివారిని పల్లకిలో ఉంచి గ్రామోత్సవం బాణాసంచా కాలుస్తూ వైభవముగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు శ్రీ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని బియ్యం నగదు అగరత్తులు అరటి పళ్ళు కొబ్బరికాయలు, బెల్లం ముక్క సమర్పించుకున్నారు. ఈనెల 21వ తేదీన ఆలయం నందు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం శ్రీ పద్నాల వెంకమ్మ యువజన సంఘం వారి ధన సహకారంతో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గూడూరి ఉమ బాల హాజరుకానున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

## కాళీపట్నంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం తూర్పు గ్రామం ఆరుమల్లు సెంటర్లో కాళీపట్నం సహకార సంఘ సీఈవో రంగిశెట్టి అర్జున్ రావు–కనకరత్నం దంపతులు శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు వడపప్పు పానకం ప్రసాదమును పంపిణీ చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు.

## కొత్తోట శ్రీ సీతారామాలయంలో ఘనంగా

# మూడో వార్షికోత్సవం



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం కొత్తోట గ్రామంలో శ్రీ సీతా రామ ఆలయము నందు (ఆలయ మూడో వార్షికో త్సవం) శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.
వేడుకలలో కొత్తోట గ్రామానికి చెందిన పడవల వెంకట సుబ్బయ్య–పద్మావతి దంపతుల కుమారులు పడ వల జగన్మోహన్–విజయలక్ష్మి, పడవల సూరిబాబు–దేవీ దంప తులు స్వామివారి కళ్యాణం అత్యంత వైభవముగా నిర్వహించారు. భద్రాచలంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం జరిగే గడియలతో సమానంగా ఇక్కడ ఆలయ అర్చకులు కళ్యాణాన్ని నిర్వహించారు.
కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం జరిపారు.

## వాడ వాడల శ్రీరామనవమి వేడుకలు



**మునగపాక,మార్చి 17 (ఆంధ్రపత్రిక):**మండలంలోని ప్రతి గ్రామంలోనూ శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామం మొత్తానికి అన్న సమారాధన నిర్వహించి సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆరుగుపాలెం గ్రామంలో మరో భద్రాదిగా పేరుగాంచిన రామాలయంలో శ్రీరామనవమి వేడుకను తొలగించేందుకు జిల్లాల నందమూరి నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు మునగపాక వాడ్రాపల్లిలో వేద పండితులు వెలవలపల్లి కోటీశ్వరుడు సర్వ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఆపద్బాంధవుడుగా పేరుగాంచిన కోయిలాడ దశావతారం సహకారంతో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న వాడ్రాపల్లి పెద్ద రామాలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. వాడ్రపల్లి గ్రామంలో కోయిలాడ రాంబాబు దంపతులు కళ్యాణాన్ని జరిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ పెద్దలు పెద్దకొంశెట్టి రామ జోగినాయుదు, మల్ల వరాహ నర్సింగ్ పి లేదా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు మునగపాక సంతబయలు వద్దు గల తంపర్ మూల సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంట కూడా ఆది శివ కాండ్రేగుల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంధ సేవలకు దార్శనీకులు గంగుమళ్ళ దంపతులు

**మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమలి**
**ఘనంగా జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు అన్నపూర్ణ పుట్టినరోజు వేడుకలు**



**అయినవిల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలలో ముందుగా స్పందించి సమాజానికి, ప్రజలకు సేవలందించేవి స్వచ్ఛంధ సంస్థలేనని నగరం మాజీ ఎమ్మెల్యే మనేపల్లి అయ్యాజీ వేమా అన్నారు.ప్రతి కుటుంబం ఘనంగా నిర్వహించుకునే పుట్టినరోజు వేడుకలను స్వచ్ఛంధ సేవకురాలు అయినవిల్లి మండలం మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని స్థానిక విలస గ్రామంలో మన్నా మినిస్ట్రీస్ న్యూ లైఫ్ సెంటర్(కుష్ఠ మరియు ఎయిడ్స్ రోగుల పునరావాస కేంద్రం)లో వ్యాధి పీడితుల మధ్యలో జియంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ(1999)ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ అక్కిశెట్టి దుర్గారావు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించు కోవడం కూడా తమ విలువలను చాటుకున్నారన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ మేమా మాట్లాడుతూ కరోనా వంటి ఆపత్కాలంలో చేయూత విషయంలో ప్రభుత్వ వ్యవస్థల కంటే ముందుగా బాధితులకు అండగా మేమున్నామని నిలిచే స్వచ్ఛంధ సంస్థలు సమాజానికి ఆయువుపట్టు అని నేటి యువత సేవలో సేవా కార్యక్రమాల్లో మన ప్రాంతంలో అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులను ఆదర్శంగా తీసుకుని మరింత చైతన్యంగా పాల్గొని స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. 26 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు సొంత ఖర్చులతో ఎవరి నుండి ఎటువంటి విరాళాలు సేకరించకుండా ఎన్నో రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో బాధితులకు అండగా నిలిచి ప్రజల మన్ననలు పొందుతున్న గంగుమళ్ళ దంపతులు అంబేద్కర్ కోనసీమ జిల్లాకే తలమానికిమని ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. అనంతరం వ్యాధి పీడితులకు బ్రెడ్లు,పండ్లు,వస్త్రాలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం జనసేన పార్టీ సమన్వయకర్త మద్దా చంటిబాబు,బిజెపి ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు(బాబి మాస్టారు)దళిత నాయకులు గిడ్ల వెంకటేశ్వర రావు, విశ్రాంత మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు అన్నా మినిస్ట్రీస్ అధినేత ఐ.ఇ కుమార్,అయినవిల్లి ఉప సర్పంచ్ పోలిశెట్టి రాజేష్,సిరిపల్లి మాజీ సర్పంచ్ బొక్కా రామచంద్రరావు, పొట్టిలంక మాజీ సర్పంచ్ వడ్డి మణి శ్రీనివాస్,ఎంపీటీసీ మాజీ సభ్యురాలు మద్దా సునీతా రాంబాబు, చిల్లా వెంకటేశ్వరరావు, కంఠంశెట్టి నారాయణరావు, గొట్టిముక్కల నాగరాజు, అబ్బిరెడ్డి రాందాసు ఫౌండేషన్ ట్రస్ట్ మరియు అబ్బిరెడ్డి చెడీ తాలింఖానా అధినేతలు అబ్బిరెడ్డి సురేష్, రమేష్ మూర్తి,యుగంధర్ నంద్యాల చంటి, గుండా బత్తుల తాతాజీ,గండి సత్తిబాబు, నామాడి నాగబాబు,సూర్య హాస్పిటల్ అధినేత విళ్ళ గణేష్, తోలేటి ఉమ,నల్లా సత్తిబాబు,అమరా సత్యనారాయణ,నల్లా నాగు,నల్లా బ్రదర్స్,కొప్పిశెట్టి బ్రదర్స్ మరియు గంగుమళ్ళ యువసేన అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి వేడుకల్లో

# గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు బుధవారం వివిధ ప్రాంతాల్లో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎండాడ, మధుర వాడ రామాలయాలలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆదర్శ నగర్‌లో ఏర్పాటు చేసిన సీతారా ముల కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొని సీతారా ములను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రాష్ట్రానికి అంతా మంచి జరగాలని ఆ కాంక్షించారు. విధ్వంసకర పాలన పోయి, అభివృద్ధి, సంక్షేమాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవాలన్నారు.

విశాఖ జిల్లా ఆనందపురం మండలంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కుమారుడు, సెలబ్రిటీ గంటా రవితేజ పాల్గొన్నారు. రామవరం, కోలవానిపా లెం, గిడిజాల రామాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. మంత్రోచ్చారణలు, వేద మంత్రాలతో గ్రామస్తులు రవితేజకు ఆహ్వానం పలికారు. రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలంతా సుఖ సంతోషాల తో ఉండాలని కోరుకున్నట్టు రవితేజ తెలిపారు. ప్రత్యేక పూజలలో స్థానిక నాయకులు సుభాష్ చంద్రబోస్ గిడిజాల, రామవరం, కోలవా నిపా లెం, కణమాం సర్పంచులు కోరాడ రాము, యర్రా రాజు, శ్రీకాంత్, అప్పల రమణ సహా కోల వానిపాలెం మాజీ సర్పంచ్ గంగ్రెడ్డి సోమునా యుడు, గంగ్రెడ్డి రమేష్, ఎస్.రామకృష్ణ, వెంకట రావు, చంటి, అచ్చిబాబు, కోరాడ వైకుంఠ, శ్రీను, మూర్తి, వేమగొట్టిపాలెం జనసేన నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామనవమి వేడుకల్లో

# ఎమ్మెల్యే వాసుపల్లి"

**విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** విశాఖ దక్షణ నియోజకవర్గం వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ శ్రీరామ వేడుక ల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరా మ నవమి పురస్కరించుకునీ వాసుపల్లి గణేష్ కుమార్, కుమారుడు వాసుపల్లి సూర్య సతీసమే తంగా జగదాంబ జంక్షన్ అంబికా బాగ్ శ్రీసీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో 31, 35,36,37,38,39,41 వార్డుల పలు ప్రాంతాల్లో బుధవారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు ఆయన పాల్గొని పూజలు చేశారు. 38వ వార్డులో దక్షిణ పరిశీలకులు శ్రీ వాత్సవ్ శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే అన్నదాన కార్య క్రమాల్లో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించా రు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ శ్రీరాముడి చరిత్ర విన్న, తరించిన ఎంతో పవిత్రమైన మనస్సుతృప్తి కలుగుతుందన్నారు. పేదలంటే ప్రేమ పంచే శ్రీరాముని పాలన అందించి ప్రజల సంతోషమే లక్ష్యంగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మళ్ళీ తీసుకురా వడానికి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్‌కి వేసి ఆశీర్వచనాలు అందించాలని కోరారు. అలాగే శ్రీరాముని ఆశీస్సులతో ఈ నెల 20 వ తేదిన శని వారం ఉదయం 10 గంటలకు శ్రీకనక మహా లక్ష్మి అమ్మవారి పాదాల చెంత నుండి నామినేషన్ ఉత్సవ్ మొదలై గోశాల ఆసుపత్రి, పంజాబ్ జంక్షన్ టౌన్ కొత్తరోడ్ మీదుగా పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ వారి ఆశీస్సులు తీసుకుని టర్నర్ చౌల్ట్రిలో గల ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్లి నామినేషన్ వేస్తామన్నారు. టిడిపి, జనసేనా పార్టీలు ఎన్నిక లు తరువాత నామరూపాలుండవన్నారు. జగనన్న ప్రభుత్వం రావడం, వారంతా వైసిపిలో చేరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు ల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి లు, ఆలయ చైర్మన్లు, వివిధ ఆలయ కమిటీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీతారాముల కళ్యాణ వేడుకల్లో కేకే రాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** సీతమ్మ ధార క్షత్రియ సమితి ఆధ్వర్యంలోక్షత్రియ కళ్యాణ మండపంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరి వెంకటేశ్వర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజిం గ్ డైరెక్టర్, విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు సుమ దంపతులు సిఎస్‌వర్మ - దివ్య దంపతులు పాల్గొని సీతారా ముల కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమితి పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. 53వ వార్డు గ్రీన్ గార్డెన్స్,హుస్సేన్ నగర్ తదితర ప్రాంతాల్లో 53 వార్డ్ కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో బుధవా రం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు.ఎన్నికల ప్రచారంలో ఆయా ప్రాంతానికి చెందిన పలువురు కెకె రాజు సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకి పూర్తి స్థాయిలో కృషి చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, సంక్షేమ వారధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆయనపై గౌరవంతో ప్రతి వార్డులో తమకు విశేష ఆదరణ లభిస్తుందని అన్నారు. సంక్షేమాన్ని ఆదరిస్తూ ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తు పై వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకి సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, మరియు పార్టీ శ్రేణు లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి ఉత్సవాల్లో

# ఆడారి ఆనంద్ కుమార్

**విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**పశ్చిమ నియోజకవర్గంలోని బుధవారం అంగరంగ వైభవంగా జరిగిన శ్రీరామనవమి ఉత్సవాల్లో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఆయన 91,92,89,90 వార్డుల్లోని అన్ని ప్రాంతాల్లో రామాల యాలను సందర్శించి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకు లతో కలిసి సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆయన ప్రతి ఆలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సంతోషాలతో ఉండాలని రాములవారిని ఆయన వేడుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జివిఎంసి కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు వైఎస్ఆర్సిపి పశ్చి మ నియోజకవర్గం పేడాడ రమణ కుమారీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్ల శ్రీను, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుని శెట్టి శ్రీనివా సరావు, పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల పైడ్రాజు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, 89వ వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి గోపి, ఇన్చార్జి దొడ్డికిరణ, 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, ఇన్చార్జి చుక్క ప్రసాద్ రెడ్డి, వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేకే రాజుకి మద్దతుగా

# నగర కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజుకి మద్దతుగా వైసీపీ నగర కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివా స్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆయన ప్రవేశపెట్టిన నవరత్నాలలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం అందించడం జరిగిందని, వచ్చేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యా న్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కేకే రాజును గెలిపించాలని ప్రచా రం చేశారు.



## జై భీమ్ రావ్ భారత్ పార్టీ"తోనే

# అందరికీ మేలు

**- అభ్యర్థి కరిసే.మధు**



**జగ్గయ్యపేట.ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం మక్కపేట ఎస్సీ కాలనీలో మిరపకాయలు కూలీల సమస్యలను కరిసే.మధు అడిగి తెలుసుకు న్నారు. కూలీలు ఆయనతో మాట్లాడుతూ కూలీ దొరకటం చాలా కష్టంగా ఉందని,రోజువారి కూలీ కూడా దొరకడం లేదు చాలా కష్టంగా ఉందని,పనులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని,వారి యొక్కగోడును జగ్గయ్యపేట నియోజకవర్గ జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మధుకు వ్యక్తపరచు కున్నారు. మన అందరి కష్టాలు పోవాలంటే జడ శ్రావణ్ కుమార్ స్థాపించిన టువంటి పార్టీ" జై భీమ్ రావ్ భారత్ పార్టీ"అధికారంలోకి రావాలని చెప్పడం జరిగింది. మీకు అండగా ఉండటం కోసం "కోటు" గుర్తుకు ఓటు వేస్తే మీ కష్టాలను తీర్చే, పని జై భీమ్ రావ్ భారత్ పార్టీ తీసుకుంటుందని, కరిసే.మధు వారికి తెలియపరిచి వివరించారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం



**పెనుగంచిప్రోలు.ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూ జా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున అమ్మవారి భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పెనుగంచిప్రోలు మండలంలోని పలు గ్రామాలలో శ్రీ సీతారామ స్వామి వారికి పూజలు నిర్వహించి ఫలహారాలతో పాటు బెల్లం పానకములను పంపిణీ చేశారు.

## వైభవంగా శ్రీ సీతా రామ స్వామి వార్ల

# కల్యాణ మహోత్సవం

**జగ్గయ్యపేట.ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**పట్టణంలో చెరువు బజారు వద్ద చిన్న రామాలయంలో శ్రీ రామ నవమి పర్వదిన వేడుకలు ఘనంగా జరిపారు. పట్టణ ప్రముఖులు, పెద్దలు పీటలు పై కూర్చుని కన్యాదానం చేసారు.. వేద పండితుల మంత్రోచ్చరణలు మధ్య ఆలయాల్లో జరిగిన కల్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్య లో భక్త జనులు తరలి వచ్చి స్వామి వార్ల ను భక్తి శ్రద్ధ లతో దర్శించు కున్నారు. ఈ సందర్బంగా భక్తులకు పానకం, వడపప్పు, ప్రసాదం అందచేశారు.

# నేడే కొదమల నామినేషన్



**జగ్గయ్యపేట.ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**బహుజన సమాజ్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ అభ్యర్థిగా ఈరోజు నామినేషన్ వేయనున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ కొ దమల ప్రభుదాస్ తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపోగు వందన్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బచ్చలకూర పుష్పరాజులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## పేట బీసీ సంఘం అధ్యక్షులుగా దువ్వల రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాకర్ల లక్ష్మీ నారాయణ



**జగ్గయ్యపేట.ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**జగ్గయ్యపేట పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దువ్వల రామకృష్ణ, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాకర్ల లక్ష్మీనా రాయణ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షు లు ఆర్ కృష్ణయ్య నుంచి వచ్చిన నియామక పత్రాలను ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను వారికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ శ్రీరాముని

# ఆదర్శంగా తీసుకోవాలి

**- టిడిపి ఎంపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్**

**విశాఖపట్నం, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** రాముని పాలన నేటి సమాజంలో అంద రు ఆదర్శంగా తీసుకోవాలని, విశాఖ తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ అన్నారు. శ్రీ రామ నవమిని పురస్క రించుకుని కుటుంబ సమేతంగా నగరం లోని పలు రామాలయాలను దర్శించుకు న్నారు. భార్య తేజస్విని కుమారుడు ఆర్యవీర్‌తో కలిసి సాంప్రదాయ దుస్తుల్లో సీతారాముని కల్యాణ వేడుకల్లో పాల్గొన్నా రు. పాండురంగా పురం ఆలయంతో పాటు అంబికా బాగ్‌లోని సీతారామ చంద్రస్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాముని పాలన స్ఫూర్తిని నేటి రాజకీ య నాయకులు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. త్రేతాయుగం, ద్వాపరముగం ముగిసి ప్రస్తుతం కలికాలంలో ఉన్నందున ప్రతి వక్కరు సత్యం దర్మాన్ని పాటించి సమాజ ఉన్నతికి పాడుపడాలని కోరారు.



# బత్తుల చేతికి జనసేన బీ ఫారం

**కోరుకొండ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బీ ఫారం అందజేశారు. రాజా నగరం జనసేన పార్టీ కూటమి అభ్యర్థిగా ఎంపి క చేసిన ఆయనకు జనసే న పార్టీ బీ ఫారం అందజేశారు. ఇప్పటికే ఆయన ఎన్నికల ప్రచా రం నియోజకవర్గంలో సాగిస్తున్నారు. గురువా రం సాయంత్రం బూరుగుపూడి కళ్యాణ మండపంలో బిజెపి కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందరేశ్వరి, తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, బత్తుల బలరామ కృష్ణ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి ఆత్మీయ సమావేశం నిర్వ హించనున్నారు.



# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం మహాభాగ్యం

**కె.కోటపాడు,ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆర్థికంగా నేనూ భాగస్వాముడను కావడం భాగ్యంగా భావిస్తున్నానని మండల జనసేన పార్టీ అధ్యక్షులు బాలిబోయిన సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలో ఆర్లి గ్రామంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలకు అయన విరాళం ఇచ్చారు. అలాగే శ్రీరామనవమి వేడుక లు సందర్భంగా కోలాటం నృత్య ప్రదర్శన చేసిన మహిళా కళాకారుల బృందానికి కూడా అయన ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూర ల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు ఆశీస్సులతో మండల జనసే నపార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించి మండలంలో అందరినీ కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నానని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సంతోష్ యాదవ్ అన్నారు.



## ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధికి

# జగనన్న ఆశీస్సులతో కృషి చేస్తా

**- మైలవరం వైయస్సార్సీపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు హామీ**



**మైలవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న ఆశీస్సులతో కృషి చేస్తానని మైలవరం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు హామీ ఇచ్చారు. మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి మౌలానా నగర్లో బుధవారం నాడు ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపి ణీ చేశారు. పేదల పక్షపాతి జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వివరించారు. గొల్లపూడి గ్రామంలో మౌలానా నగర్ ముస్లిం నాయకులు, మత పెద్దలు అడుగడుగునా తిరుపతిరావును స్వాగతిం చి శాలువాలతో సత్కరించారు. తప్పనిసరిగా అందరూ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మరల చేసుకుంటే ముస్లిం మైనార్టీల అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలనకు సమాధి కట్టాలి

**వేపాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో అధికార వైసిపి చేపడుతున్న రాక్షస పాలనకు సమాధి కట్టాలని,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మే 13న జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని శృంగవరపుకోట నియోజకవర్గం కూటమి అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి పిలుపునిచ్చారు. మండలంలోని కొత్త సింగరాయి,జగ్గయ్యపేట, గుడివాడ,ఆకుల సీతంపేట,గ్రామాల్లో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు గోంప వెంకటరావు అధ్యక్షత ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సైకోల వ్యవహరించి రాక్షస పాలన చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు.రాష్ట్ర మరింత అభివృద్ధి దిశలో నడిపించే సత్తా చంద్రబాబు నాయుడుకే అందుకే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి అధికారంలోకి రాబోతుందని ఇది ప్రజలందరూ గమనించాలని సూచించారు. అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధి గోంప కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కంపెనీలు రాకపోవడంతో నిరుద్యోగం పెరి



గి యువత రోడ్డును పడ్డారని ఈ విషయం యువత అందరూ గమనించాలన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గం పార్లమెంట్ నియోజకవర్గం విశాఖ జిల్లాలో ఉండగా జిల్లాకు చెందిన కొందరు వైసీపీ రాజకీయ ప్రముఖులు వారి స్వార్థం కోసం విజయనగరం జిల్లాలో ఉంచి నియోజకవర్గ ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన ఘనత వారిదే అన్నారు.ఈ విషయంపై నియోజకవర్గం ప్రజల గమనించి రానున్న ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఆకాంక్షించారు.అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోళ్ల లలిత కుమారిని ఎంపీగా శ్రీ భరత్ ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని ఇదే జోష్‌తో ప్రతి తెలుగుదేశం, జనసేన, బిజెపి, కార్యకర్తలు నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు, జనసేన నియోజకవర్గ కార్యదర్శి ఒబ్బిన సన్యాసిరావు,బిజెపి జిల్లా కార్యద ర్శి గోకాడ మహేష్,అరిగి పాలెం మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరమణ, సానా పతి అప్పారావు, గోగాడ జగన్నాథం నాయుడు, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, బంగారు నాయుడు, వంటాకు త్రినాథ్, నాగిరెడ్డి ముత్యాల నాయుడు, బూసరి కృష్ణ కుమార్, మంచిన అప్పల సూరి, కోలా అప్పల సత్యం,నాయకులు సేనాపతి గణేష్, భోజంకి లక్ష్మణరావు, గోకాడ నాగభూషణం, అచ్చం నాయుడు, కొప్పల అప్పారావు, జోన్నపల్లి సత్తిబాబు, అప్పలరాజు, సిరికి రమణ, తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జాకేరులో వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**రంగ రంగ వైభవంగా కళ్యాణ సీతారాముల ఊరేగింపు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**వేపాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** మండలంలోని జాకేరు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.గ్రామ సర్పంచ్ చిన్నమ్మలు,అప్పలనాయుడు దంపతులు మరియు సర్పంచ్ కుమారుడు కృష్ణ దంపతులు, సారథ్యంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రాల సాక్షిగా కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవంను కనులారా తిలకించి పులకించిపోయారు.అలాగే కళ్యాణ సీతారాములను సాయంత్రం 6గంటల నుంచి అట్టహాసంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాలు నిర్వహించుకున్నారు.

## స్వదేశానికి చేరుకున్న బొడ్డు



**కోరుకొండ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** గత కొద్దిరోజులుగా విదేశాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి బుధవారం నియోజకవర్గానికి చేరుకున్నారు. స్వదేశానికి చేరుకున్న సందర్భంగా మధురపూడి విమానాశ్రయంలో టిడిపి శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజానగరం నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో జనసేన పార్టీ నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మితో కలిసి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిజీ అయ్యారు. ఇటీవల తెలుగుదేశం జనసేన బిజెపి ఆత్మీయ సమావేశంలో టిడిపి శ్రేణులు నిరసన తెలియజేయడంతో రసాబస అయిన సమావేశం, సమావేశానికి ఎంపీ అభ్యర్థి పురందరిశ్వరి హాజరు కావడం సమావేశం జరగకుండానే ఆమె వెనక్కి వెళ్లిపోవడం జరిగిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈపరిస్థితుల్లో నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి జనసేన కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులతో పురందరిశ్వరి సమక్షంలో మరొకసారి ఆత్మీయ సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించనున్నారు.

## ఎలమంచిలి అసెంబ్లీలో జనసేనకి షాక్

**- జిల్లా మత్స్యకార నాయకుడు జనసేనకు రాజీనామా చేసి వైసీపీలో చేరిక**

**అచ్యుతాపురం,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** అనగా ఈరోజు అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామం జనసేన పార్టీ జిల్లా నాయకులు చోడిపల్లి అప్పారావు జనసేన పార్టీని వీడి వైసిపిలో చేరారు.వీరికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు వైసిపి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చోడిపల్లి అప్పారావు గారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం గ్రామంలో చిన్న పాటి మనస్పర్థలు వల్ల పార్టీని విడి జనసేన పార్టీలోకి వెళ్లానని కానీ వారి విధివిధానాలు నచ్చక వారితో ఇమడలేక కన్నబాబు పిలుపు మేరకు బుధవారం వారి సమక్షంలో మళ్లీ సొంత గుటికి చేరుకు న్నానని రానున్న సార్వత్రిక ఎన్నికలలో అందరం కలిసి సమిష్టిగా పనిచేసి గతంలో ఇచ్చిన మెజార్టీ కంటే అత్యధిక మెజార్టీతో కన్నబాబుని గెలిపించుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో పూడిమడక గ్రామం వైసిపి నాయకులు కార్యకర్తలు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తంతడి



పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ రాజన పద్మజ అప్పారావు ఆధ్వర్యంలోను, మల్లవరం సర్పంచ్ పిన్న మరాజు వాసు ఆధ్వర్యంలో, నరేంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షు డు చంద్ర శివ ఆధ్వర్యంలోనూ పలువురు వైసీపీలో చేరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనాతోను ఎమ్మెల్యే కన్నబాబురాజు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసీపీలో చేరుతున్నట్లు వారంతా తెలిపారు.

## ఈనెల 19న వేపాడ, వల్లంపూడి, గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు**



**వేపాడ, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** ఈనెల 19న మండలంలోని వేపాడ, వల్లంపూడి, జంట గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి లైన్ విద్యుత్ విస్తరణ పనులు ఈ నెల 19న చేపట్టనున్న నేపథ్యంలో వేపాడ, వల్లంపూడి గ్రామాలకు ఉదయం 8.30నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.దీనిని వినియోగదారులు గమనించి,సహకరించగలరని ఆయన కోరారు.

## ముదునూరి ప్రసాద్ రాజు నామినేషన్ ర్యాలీకి తరలిరావాలి

**మొగల్తూరు,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** నరసాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఈనెల 19వ తేదీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్నారని పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లా బత్తుల రవికుమార్ మొగల్తూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కోడెల వెంకట్రావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొగల్తూరు మండలం పాతపాడు గ్రామం నుండి ఉదయం 8 గంటలకు భారీ ర్యాలీగా బయలుదేరి ముత్యాలపల్లి మొగల్తూరు సీతారాంపురం మీదుగా నరసాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ కు ర్యాలీ చేరుకుని ఉదయం 10:40 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయం వంతం చేయాలని వారు కోరారు.

## విదేశీ పర్యటన నుండి స్వధేశానికి వచ్చిన బొడ్డు వెంకటరమణ చౌదరికి ఘన స్వాగతం



**సీతానగరం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి న్యూజిలాండ్ దేశానికి వెళ్లి తిరిగి వచ్చిన నేపద్యంలో సీతానగరం మండల తెదేపా శ్రేణులు రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ నందు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెదేపా సోషల్ మీడియా కన్వీనర్ పుక్కాల శ్రీను తెలియజేస్తూ న్యూజిలాండ్ దేశంలో బొడ్డు వెంకటరమణ చౌదరి కుమార్తె తన్మయి ప్రియ బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని అందుకున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు న్యూజిలాండ్ వెళ్లడం జరిగిందని అన్నారు.

రాజానగరం నియోజకవర్గ ప్రజల కోసం అలుపెరగని కృషి చేస్తున్న బొడ్డు వెంకటరమణ చౌదరిని పార్టీ కార్యాలయంలో ఉండవల్లి పృథ్వి, పిన్నన మణికంఠ,యలమాటి నారాయణ, యనమదల నాగదీప్, ఉండవల్లి సత్యనారాయణ,కాండ్రు విశ్వనాథం పూలగుచ్చాలతో, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీకి జాజుల సత్తిబాబు రాజీనామా



**కోరుకొండ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు జాజుల సత్తిబాబు వెల్లడించారు. తన రాజీనామా పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురా లు వైయస్ షర్మిల రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారికి పంపినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ తెలియని వ్యక్తికి రాజానగరం ఎమ్మెల్యే సీటు దక్కిందని ఆయన ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తుంటే, ఆ పార్టీలో చిన్న చూపు చూస్తున్నా రని ఆరోపిం చారు. అధికార పార్టీతో తాను ఢీకొని కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తే తనను గుర్తించలేదని, అంతే కాకుండా అనేకమంది పార్టీలో సీనియర్లు ఉండగా, నియోజకవర్గంలో గుర్తింపు లేని వ్యక్తికి సీటు కేటా యించి వెల్లడించారని తెలియజేశారు. ఆయన విజయానికి, ఆయన వెనుక పని చేయలేమని తెలియజేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పనితీరు తానుకు నచ్చలేదని, అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో తన నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలియజేశారు.

## రామన్నపాలెం శ్రీ సీతా రామాలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



**మొగల్తూరు,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ సహిత సీతారాములయ్య ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం గ్రామ పెద్దలు గ్రామానికి చెందిన భక్తులు కలసి అత్యంత ఘనముగా నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్న సమారాధన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు.

## వెదురుపాకలో జ్యోతుల నెహ్రూకు బ్రహ్మరథం

**కూటమి పార్టీ శ్రేణులతో కిక్కిరిసిన వీధులు**

**గోకవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** గోకవరం మండలం వెదురుపాక, బావాజీపేట, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల్లో జగ్గంపేట టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముందుగా వెదురుపాక గ్రామానికి చేరుకున్న జ్యోతులు నెహ్రూకు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో చైతన్య రథంపై పర్యటించిన ఈసందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అభివృద్ధిగా ఘన విజయం సాధించడం ఖాయమని మహిళలు దీవించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనపరెడ్డి సుబ్బారావు (బాబు), టిడిపి సీనియర్ నాయకులు ఉంగరాల రాము, మంగరౌతు రామకృష్ణ, గాజింగం సత్తిబాబు, ప్రశాంత్ కుమార్



హలో నెన్, దాసరి తమ్మన్నదొర, సాలపు నలమహారాజు, అడపా భరత్ కుమార్, కోన శివ నాయుడు, బిజెపి నాయకులు మట్ట మంగరాజు, ఇనకోటి బాపన్న దొర, జనసేన పార్టీ నాయకులు మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులతో పాటు ఆయా గ్రామాలకు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వినియోగం కోసం...

**కోరుకొండ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికలు-2024 లో భాగంగా ఇతర పోలింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్‌గా ఎన్నికల విధులు నిర్వహించేందుకు నియమితులైన వారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించేందుకు రాజానగరం నియోజక వర్గ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయాలలో ఫారం 12 సేకరణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాజానగరం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చైత్ర వర్షిణి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. కావున ఎన్నికల విధులను కేటాయించినా ఇతర పోలింగ్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్స్) రాజానగరం, కోరుకొండ, సీతానగరం తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సేకరణ కేంద్రంలో రాజానగరం నియోజక వర్గంలో ఓటు హక్కు కలిగి ఉన్న మైక్రో అబ్జర్వర్, ఓపివోలు ఫారం 12ను భర్తీ చేసి, ఎన్నికల ఉత్తర్వుల కాపీ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్, రెండూ తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ఏప్రియల్ 22 లోగా అందచేయాలని చైత్ర వర్షిణి తెలియ చేశారు.

## వైసీపీలో చేరికలు



**అచ్చుతాపురం, ఏప్రిల్ 17, (ఆంధ్రపత్రిక):** అచ్చుతాపురం మండలం రాజానపాలెం పంచాయతీ లో గండి అప్పారావు దాసరి చిన్న కృష్ణ పైల అప్పలనాయుడు బండారు శంకర్లు వైఎస్ఆర్సిపి పార్టీలో ఎమ్మెల్యే కన్నబా బు రాజు సమక్షంలో కొండకర్ల విశ్రాంతి భవనం వద్ద బుధవారం వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కన్నబాబురాజు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తేజ బాబు, మండల పార్టీ నాయకులు దేశం శెట్టి శంకర్, కో ఆప్షన్ జడ్పిటిసి నర్మల కుమార్, ఎంపీటీసీ రాజాన పద్మజా అప్పారావు అచ్చుతాపురం మండల మహిళా అధ్యక్షురాలు రాజాన చిట్టమ్మ బాబు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పైలా కృష్ణారావు పైలా మోహన్ రావు రాజాన పాలెం పంచాయతీ వార్డ్ నెంబర్ దాసరి కృష్ణారావు యాత పాలెం సీనియర్ నాయకులు తుట్ట తాతారావు పైలా చిన్న వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా శ్రీరామనవమి వేడుకలు



**గోకవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** గోకవరం మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీరామనవమి పురస్కరించుకుని అచ్యుతాపురం శ్రీ కోదండ రామాలయంలో కాలచర్ల శివాజీ దంపతులు, ముప్పిడిశెట్టి బ్రహ్మాజీ దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అచ్చుతాపురం పల్లవీధి రామాలయంలో మాగాపు నాగేశ్వరరావు దంపతులు పీటలపై కూర్చుని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా గుమ్మళ్ళదొడ్డి, గోకవరం, కొత్తపల్లి, మల్లవరం, రంప ఎర్రంపాలెం కృష్ణునిపాలెం, తంటికొండ, వెదురుపాక, బావాజీపేట గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పానకం, చలివిడి వడపప్పు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

### తెలుగుదేశం జనసేన కుట్రలో భాగమే
## జగన్‌పై జరిగిన రాళ్ల దాడి

**- చేట్ల రామారావు**



**అయినవిల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** విజయవాడలో జన హృదయ నేత ప్రజా సంక్షేమ పాలకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన దాడి యావత్ సభ్యసమాజం సిగ్గు పడేవిదంగా ఉందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబాజీ పేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ మాజీ డైరెక్టర్ చేట్ల రామారావు అన్నారు గత అయిదుదేళ్ల ప్రజా సంక్షేమ పాలన కొనసాగించి ప్రజల మధ్యకు జరగనున్న 2024 సర్వత్రిక ఎన్నికల్లో భాగం గా సిద్ధం మరియు బస్సు యాత్రలు చేస్తూ ప్రజల మధ్యకు వస్తున్నా జగన్ ప్రజాదరణ చూసి ఓర్వాలేని తెలుగుదేశం జనసేన పార్టీల నీచమైన నికృష్టమైన ఆలోచనతోనే జగనన్న పై రాళ్లు దాడి జరిగిందని అన్నారు రాజకీయాలలో పోటాపోటీ ఉండాలి. తప్ప ఇలాంటి నీచమైన దాడులు చేయకూడదని అన్నారు నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తొందరలోనే తెలుగుదేశం జనసేన పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అవుతారన్నారు మీరు చేసే దాడులకు అదిరే బెదిరే వ్యక్తి కాదు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

## తోట త్రిమూర్తుల్ని పదవి నుంచి తొలగించాలి

**- టిడిపి ఎస్సీ సెల్ డిమాండ్.**



**అయినవిల్లి,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** ఎస్సీ ఎస్టీ కేసులో శిక్షపడిన ఎంఎల్సి తోట త్రిమూర్తుల్ని పదవి నుండి తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చేయటం ద్వారా దళితులు పట్ల జగన్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొద్దోకు బాలు సవాల్ విసిరారు. తోట త్రిమూర్తులుకు విశాఖ ఎస్సీ ఎస్టీ కోర్టు శిక్ష విధించటం పట్ల టిడిపి ఎస్సీ సెల్ అత్యవ సర సమా వేశం మండల పార్టీ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు అధ్య క్షతన బుధవారం ముక్తేశ్వరలో జరిగింది. ఈసందర్భంగా పలు వురు వక్తలు మాట్లాడుతూ ఇరవై ఎనిమిది సంవత్సరాల పాటు ప్రలో భాలకు లొంగకుండా న్యాయంకోసం పోరాడి గెలిచిన బాధితులకు సమావేశం అభినందనలు తెలియ చేసింది. బాధితులకు న్యాయం ఆలస్యం చేయటంలో కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాలకు పార్టీలకు అతీతంగా దళిత సమాజం తగిన గుణపాఠం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు వస్కాశ్యాంసుందర్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు గెల్లా అశోక్,మాజీ సర్పంచ్ గుమ్మళ్ళ సాగర్, వారు లక్ష్మి నరసింహ రామ్,జంగా ప్రసాద్, పోతుల వెంకట రావు, వార అశోక్, పాము శ్రీను బాబు, గెద్దం రమేష్, కాకర లక్ష్మణ రావు, కుసుమ బహుగుణ, వారు సత్యనారాయణ, కాగిత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రెబల్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం



**అరకులోయ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకుడు వంతల రామన్న స్పష్టం చేశారు. స్థానిక మండల కేంద్రంలో బుధవారం ఆయన ఆ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సొంత మండలం పెదబయలు అని వార్డు సభ్యుడు నుంచి పంచాయతీ గా ఎన్నికై ప్రజలకు పరిశోధన అందించడం జరిగిందన్నారు దీంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఆదివాసి ప్రజలకు మరింత సేవలందించాలన్న లక్ష్యంతో వైసిపి రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే టికెట్ ఆశించి అన్ని విధాలుగా కృషి చేయడం జరిగిందన్నారు వైసిపి పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీకి కట్టుబడి ఇప్పటివరకు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని చెప్పారు.ఎమ్మెల్యే టికెట్‌కు ఆశించి ప్రయత్నించిన అధిష్టానం తనకు టికెట్ కేటాయించకపోవడంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాక్షి తప్పుడు రాతలపై చర్యలు తీసుకోవాలి : ధూళిపాళ్ళ



**పొన్నూరు ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక) :** సాక్షి దినపత్రికలో అవాస్తవాలు, అభూతకల్పనలు, అసత్యాలతో ప్రచురించిన వార్త పై బుధవారం ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ చర్యల కోసం ఎస్సై బి భార్గవ్ కు లికిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సాక్షి పేపర్లో నాకు సంబంధం లేని అంశాలను నేను చేసినట్లుగా వార్తలు ప్రచురించడం దారుణమని అన్నారు. ఈ అభూతకల్పన వార్త పై ఫిర్యాదు ఇచ్చామన్నారు. గతంలోనే సాక్షి దినపత్రిక యాజమాన్యానికి తప్పుడు వార్తలపై నోటీసులు అందజేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్ననాటి నుండి ఏదో రకమైన ఆరోపణలు తనపై చేస్తూనే ఉన్నారని ఒక పుస్తకాన్ని రచించి అందులో రెండు పేజీలు నాపై తప్పుడు వార్తలు రాశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల 11 నెలల కాలంలో ఆయన కానీ సాక్షి పత్రిక నిర్వహించే ఆయన సతీమణి భారతి రెడ్డి తనపై చేసిన ఆరోపణలు ఒక్కటంటే ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కబ్జాలు చేశామని నకిలీ డాక్యుమెంట్ సృష్టించామని దేవాదాయ భూములను ఆక్రమించామని ఆరోపణలు చేసిన వారు ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. మేము ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదు కాబట్టే వారు చేసిన ఆరోపణ నిరూపించలేకపోయారని ఈ సందర్భంగా తెలియజేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కిలారి వెంకట రోశయ్య అడుగడుగునా చేసిన అవినీతి అక్రమాలపై ప్రజా చార్జ్ షీట్ వేసి ఆయన దోచుకున్న రూ. 2540 కోట్ల అవినీతిని ప్రజల ముందు ఉంచామని తెలిపారు. అలాగే జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతి అక్రమాలలో పలు వేదికలపై చెప్పాం. జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్ లోని మంత్రులు అంబటి రాంబాబు వంటి దుహుచ్చకరమైన సంభాషణ గురించి వివేకానంద రెడ్డి హత్య ఘటనపై ఆయన కుమార్తె జగన్మోహన్ రెడ్డి సోదరి సునీత రెడ్డి మాటలు ఎందుకు సాక్షి పేపర్లో ప్రచురించడం లేదని ప్రశ్నించారు. కేవలం ఎన్నికలలో తనపై దుష్ప్రచారం చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే ఈ కథనాలు ప్రచురిస్తున్నారని తెలిపారు. ఈ అసత్య ప్రచారాలు, దుష్ప్రచారాలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన క్రింద తీసుకొని క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎన్నికల అధికారికి చీఫ్ ఎలక్షన్ అధికారి కి ఫిర్యాదు చేస్తామని బాధ్యులైన సాక్షి యాజమాన్యం ఉద్యోగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి బంధువు ధూళిపాళ్ల

### ఎన్నికల ప్రచారంలో ఆప్యాయత పలకరింపు - కలసి నడచిన ప్రజానీకం



**పొన్నూరు ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక) :** అందరి బంధువు ధూళిపాళ్ల అని పొన్నూరు పట్టణ ప్రజలు ఆప్యాయంగా పలకరించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 20, 21 వార్డుల్లో ఆయన పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి వివరించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయతగా పలకరించారు. పలు ధార్మిక సంస్థల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిఒచారు. ఈ సందర్భంగా ప్రజలు తమ కష్టాలను ఏకరువు పెట్టారు. ప్రజల సమస్యలు సావధానంగా విన్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వచ్చే తమ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ధూళిపాళ్ల, అభిమానులు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపిలో చేరినా వైకాపా కుటుంబాలు

### ఘనంగా పార్టీలోకి ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

### సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్



**పొన్నూరు ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు పట్టణంలోని 20 వ వార్డు కు చెందిన షేక్ కాలీషా, పఠాన్ షన్ను, షేక్ కరీం భాష, షేక్ నజీర్, పఠాన్ సద్దాం ఖాన్, షేక్ మొహిద్దిన్ (భాష), పఠాన్ మౌలాలి ల కుటుంబాలు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఖాదర్ జానీ, షేక్ బాజీ సాహెబ్, బాలకృష్ణారెడ్డి, షేక్ మజీదా ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు.

# పొన్నూరు పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా



**పొన్నూరు ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక) :** వచ్చే మన ప్రభుత్వం లో పొన్నూరు పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 25 27 వార్డుల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వార్డులను అభివృద్ధి పరచి సదుపాయాలు మెరుగు పరుస్తారని చెప్పారు. గడిచిన ప్రభుత్వంలో చేసిన సంక్షేమ అభివృద్ధిని, మరింతగా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు, ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి

### టీడిపి కూటమి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గళ్ళా మాధవి



**గుంటూరు : ఏప్రిల్ 17( ఆంధ్రపత్రిక ):** దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో "దళిత గర్జన" కార్యక్రమానికి గళ్ళా మాధవి ఈ సందర్భముగా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా మాధవి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి రుజువు అయ్యింది. ?జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారు. మండపేట నుంచి తోట త్రిమూర్తులు అనే వ్యక్తికి ఆశ్రయం ఇచ్చింది. ప్రస్తుతం ఆయన్ను కోర్టు దోషిగా తేల్చింది. దళిత వ్యతిరేక నాయకులకు జగన్ పార్టీ బహిరంగంగా ఆశ్రయం కల్పిస్తుంది. 'నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. నాడు దళితుడిని చంపిన అనంత బాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడు. జగన్ రెడ్డి నడుపుతున్న ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలకు రక్షణ లేకుండా పోయింది జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్ ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగుగంటలపాటు చిత్రహింసలు పెట్టారు. దాహంవేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారు. ముఖ్యమంత్రి జగన్ కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధితుడ్ని అని వాపోయారు. జగన్ జమానాలో దళితులపై అణచివేత, దుశ్చర్యలకు ఇంతకు మించిన పరాకాష్ట మరోకటి ఉండదు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి. ఎన్ సీఆర్ బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 7 వ స్థానంలో ఉంది. 2021లో మొత్తం 208 మంది ఎస్సీ మహిళలు, చిన్నారులపై దాడులు జరగ్గా, 33 మంది దళితులు హత్యకు గురయ్యారు. అస్పృశ్యత పేరుతో నంద్యాల జిల్లా మునగాల గ్రామంలోని సుంకులమ్మ ఆలయంలోకి వెళ్లకుండా అవమానించి, అడ్డుకున్నారని మల్లెపోగు నరహరి అనే దళిత యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ జంబులయ్య, మరికొందరు నరహరిని కాలితో తన్ని ఆలయంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శివ ప్రసాద్, మద్దిరాల మ్యాని, దాసరి జ్యోతి రామణ, దర్శనపు యాకోబు, మార్క్, సాల్మాను రాజు, లామ్ వర్ధన్ రావు, రాజీవ్ ఆనంద్, గాడిదపాటి కోటేశ్వరావు, తెలగతోటి సుధీర్, లామ్ నవమి, పెండ్యామ్ వెంకటేశ్వర్లు,పప్పుల దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# గృహిణులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన



**బాపట్ల ,ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక) :** వంటగదిలో వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాణాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గృహిణులకు అవగాహన కల్పించారు. బుధవారం అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అపార్ట్మెంట్లో బాపట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. పొరపాటుగా గ్యాస్ స్టవ్ నుంచి మంటలు ఏగసీ పడినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి డెమో ద్వారా వివరించారు. మంటలు సంభవించినప్పుడు ధైర్యంగా ఉండాలన్నారు. సమయస్ఫూర్తిని ఉపయోగించి మంటలు ఆర్పి పెను ప్రమాదాలు జరక్కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజిని బాబుకు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పోలీసు అధికారులు



**బాపట్ల ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి అవకాశం ఉన్న అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు చెక్ పోస్ట్ ల వద్ద, అనుమానిత ప్రాంతాలలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 17న బుదవారం జిల్లా పరిధిలో ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద, అనుమానిత ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారులు, కూడళ్ళ ద్వారా వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, గూడ్స్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను పోలీస్ లు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే బహుమతులు, ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# శ్రీరాముడి జీవితం హిందూ సమాజానికి ఎంతో ఆదర్శనీయం

### పత్తిపాడు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రామాంజనేయులు.



**గుంటూరు , ఏప్రిల్ 17( ఆంధ్రపత్రిక):** శ్రీరాముడి జీవితం ఎంతో ఆదర్శనీయమని పత్తిపాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు తెలిపారు. శ్రీరామనవమి పురస్కరించుకుని ఏటుకూరు గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నిస్మంకరరావు అమర్నాథ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెద్ద రత్తయ్య, పత్తిపాడు కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం వనవాసం చేసిన మహనీయుడు శ్రీరాముడు అని పేర్కొన్నారు. సనాతన ధర్మానికి, భారతీయ సంస్కృతికి నిలువెత్తు రూపం శ్రీరామచంద్రుడని తెలిపారు. అటువంటి శ్రీరాముని శ్రీరా ముని పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనంద దాయకమని అని ప్రధాన నరేంద్ర మోడీ శ్రీరామ మందిరం ప్రతిష్టించడం గొప్ప పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు నల్లక స్వామి ఆళ్ళ శ్రీను కుర్రా శ్రీహరి బుల్లా నాగస్వామి యన్ చక్రవర్త వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ నిర్ణయమే కాపులకు శిరోధార్యం

# కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

### పెమ్మసాని, గల్లా మాధవి గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదు

### జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి



**గుంటూరు : ఏప్రిల్ 17( ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర శ్రేయస్సు కోసం, రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా కాపులకు శిరోధార్యమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవిని కాపు నేతలు, వీరమహిళలు కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, రాక్షస పాలన నుంచి ప్రజల్ని రక్షించేందుకు పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా కాపులు ముందుకు సాగుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ త్యాగనిరతిని దళిత, ముస్లిం, బీసీ వర్గాలతో పాటూ కాపులు అర్థం చేసుకోవటం ఎంతో హర్షణీయమన్నారు. పవన్ కల్యాణ్ లాంటి పోరాటాయోధుడు, దేశభక్తుడు తమ జాతి లో పుట్టడం గర్వకారణమని కాపు జాతి యావత్తు చెప్పుకుంటుందన్నారు. పవన్ కల్యాణ్ పిలుపుమేరకు సమాజంలోని దళిత, ముస్లిం, బీసీలను కలుపు కొని వారికి ప్రాధాన్యతనిస్తూ కాపులు పెద్దన్న పాత్ర పోషించటం ఎంతో ముదావహం అన్నా రు. కాపులంతా కూటమి అభ్యర్థుల వెంటే ఉన్నారన్నారు. కాపుల్లో చీలిక తీసుకురావాలని , వారిని ప్రలోభా లకు గురిచేయాలని కొందరు ప్రయత్నాలు చేయటం వృథా ప్రయాస అంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవి విజయాన్ని ఆపే శక్తి ఎవరికి లేదని ఆళ్ళ హరి అన్నారు. కూటమి అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ పొత్తు ధర్మంలో భాగంగా జనసైనికులు, వీరమహి ళలు, కాపు సోదరులు అందరూ తనకు అండగా నిలవడం ఎంతో సంతోషకరమన్నారు. కాపులు ఆత్మగౌరవానికి, ఆత్మాబి .మానానికి ప్రతీకలని కొనియాడారు. రాష్ట్రంలో కాపులందరూ పవన్ కల్యాణ్ వెంటే నడుస్తున్నారని వారిలో ఎక్కడా భేదాబి .ప్రాయాలు లేవన్నారు. ప్రచారంలో భాగంగా తాను ఎక్కడికి వెళ్లినా జనసైనికులు, వీరమహిళలు చూపిస్తున్న ఆదరణను తన జీవితంలో ఎప్పటికీ మరచిపోలేనన్నారు. జనసేన, కాపుల సంపూర్ణ మద్దతుతో తాను భారీ మెజారిటీ సాధిస్తానని గల్లా మాధవి అన్నారు. తొలుత గల్లా మాధవికి శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటాన్ని వీరమహిళలు అందచేశారు. కార్యక్రమంలో జనసేన నగర ఉపాధ్యక్షురాలు కటకంశెట్టి విజయలక్ష్మి,, హరి సుందరి, శిరీష, కాపు నేత దేగల వెంకటేశ్వర్లు, రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, సయ్యద్ షర్ఫుద్దిన్, గుర్రాల ఉమ, దాసరి వెంకటేశ్వరరావు, దళవాయు కిషోర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గాల్లో

# వైసిపికి భారీ షాక్

### రావి వెంకటరమణ నేతృత్వంలో భారీగా టిడిపిలోకి చేరికలు



**అమరావతి: ఏప్రిల్ 17, ( ఆంధ్రపత్రిక ):** ప్రత్తిపాడు, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపికి భారీ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ఆధ్వర్యంలో 50మంది ప్రస్తుత సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ జడ్ పిటిసిలు, మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడు తూ... రాష్ట్రంలో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే పార్టీ టిడిపి అని అన్నారు. వారికి ఏ కష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని చూసుకుంటామని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా వందకోట్లకుపైగా అందించిన ఏకైక పార్టీ టిడిపి మాత్రమేనని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి 70లక్షలమంది పసుపుసైనికులే ఆస్తి అని, తెలుగుజాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా సుభిక్షంగా ఉండాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో పసుపుజెండా అంతా ఎగురవేసేందుకు కలసికట్టుగా కృషిచేయాలని కోరారు. .పార్టీలో చేరిన వారిలో ముప్పాళ్ల విశ్వేశ్వరరావు, గింజుపల్లి సుబ్బారావు, కమ్మా నాగమల్లేశ్వరరావు, మదమంచి శ్రీనివాసరావు, యలవర్తి నరసింహరావు, రావిపాటి కృష్ణప్రసాద్, కుర్రా శివనాగేశ్వరరావు, గుంటుపల్లి రవిబాబు, గురజవోలు పద్మావతి, ఘంటా కామేశ్వరరావు, వణుకూరు వీరారెడ్డి, పేరం శ్రీనివాసరావు, మొగిలి భరత్ కుమార్, కొమ్మినేని స్వామి, అరవపల్లి రాంబాబు, ఆరే నరేంద్ర, మద్దినేని శ్రీనివాసరావు, కంచర్ల కోటేశ్వరరావు, నల్లగొర్ల ఓబయ్య, పాటిబండ్ల రాంబాబు, పాగోలు శివకృష్ణ, వేములు శివపార్వతి, పురుషోత్తపట్నం గోకుల్ రావు, దాసరి కుమారస్వామి, అన్నవరపు కృష్ణచైతన్య, షేక్ సుభాని, షేక్ బాషా, షేక్ సూఫియా సుల్తాన్, కొండబోలు బ్రహ్మయ్య, షేక్ మక్బూల్, యామిని శ్రీహరి, ముక్కామల విజయబాబు, బన్నారావూరి శివరామకృష్ణ, షేక్ వాహిదుల్లా, షేక్ మౌలాలి, కంచర్ల మహేష్ పాల్, కటికల చంద్రకుమార్, జొన్నకూటి లక్ష్మీకాంత్, జాస్తి సాంబశివరావు, పిల్లి ప్రసాదరావు, మానుకొండ రవికాంత్, నాగళ్ల శ్రీనివాసరావు, గద్దె కిషోర్, గుండాల ప్రసాద్, సురభి దానయ్య, మోపర్తి శంకర్, రమావత్ హరినాయక్, సందేటి కొండలు, జంగా రాజేష్, కొత్తపల్లి దిలీప్, గూడూరి సాయికృష్ణ, యడ్లపల్లి శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

**పెమ్మసాని ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన కీలకనేతలు!**

అమరావతి: గుంటూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో పలువురు వైసిపి ప్రముఖులు టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వారికి యువనేత నారా లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వైఎస్సార్ సిపి రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి నాగరాజు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్చార్జి కొలకలూరి కిరణ్, గుంటూరు 17వవార్డు బిసి నాయకుడు బండారు గోపీ యాదవ్, తెనాలి 31వవార్డు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు రేపూడి సురేష్ బాబు, 30వవార్డు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు రావూరి అంకమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు నూతనంగా చేరిన నేతలు కృషిచేయాలని కోరారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని చెప్పారు.

# శ్రీరామనవమి వేడుకలు పాల్గొన్న తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి వేగేసిన నరేంద్ర వర్మ

**బాపట్ల ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** శ్రీరామనవమి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల భావనా రాయణ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కళ్యా ణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారాముల ఆలయంలో జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



# విపక్షాల మీదకు నెట్టడం దారుణం

(మొదటిపేజీ తరువాయి)

కుట్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నా యుడు ఆగ్ర హం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... గతంలో కోడికత్తి డ్రామాలో ఒక దళిత బిడ్డను ఐదేళ్ల పాటు జైలుపాలు చేశారని.. ఇప్పుడు బీసీ వర్గానికి చెందిన సతీష్ అనే అమాయకపు యువకుడిని ఇరికిస్తున్నారని ఆరోపించారు. కిరాయి ఇస్తామని తీసు కెళ్లారని, డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టారని... కడుపులో మండి గులకరాయి విసిరాడని సదరు వ్యక్తి చెప్పాడని...దీనికి టీడీపీకి సంబంధం ఏంటని ప్రశ్నించారు. టీడీపీపై నెట్టడానికి సిగ్గని పించటం లేదా అంటూ విరుచుకు పడ్డారు.

# అమరావతి నమూనా గ్యాలరీ ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించారు. అమరావతి ముఖచిత్రం, చారిత్రక ఘట్టాలు, మ్యాప్‌లు, కట్టడాలకు సంబంధించిన నమూనాలు, విశేషాలను తెలిపే బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశానికి సరైన రక్షణ ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంగణానికి ఉన్న గేట్లనూ అక్రమార్కులు తొలగించి పక్కన పడేశారు. ప్రస్తుతం అక్కడ సెక్యూరిటీ సిబ్బంది కూడా లేరు. రాజధాని ప్రాంతంలో ఇప్పటి వరకు రోడ్లను ధ్వంసం చేసి ఇసుక, కంకర, మట్టి, ఇనుము చోరీ చేసిన దుండగులు.. ఇప్పుడు శంకుస్థాపన ప్రాంతాన్నీ ధ్వంసం చేయడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి 150 సీట్లకే పరిమితం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఆయన బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో కాంగ్రెస్, ఎస్పీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేను. 15–20 రోజుల క్రితం బీజేపీ లోక్ సభ ఎన్నికల్లో 180 సీట్లు గెలుస్తుందని అనుకున్నా. కానీ, బీజేపీ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతుంది. బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుంది. మాకు అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయి. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది. మాది ఉత్తరప్రదేశ్‌లో చాలా బలమైన కూటమి. మాకు మంచి ఫలితాలు వస్తాయి.గత పదేళ్లలో ప్రధాని మోదీ నోట్లరద్దు చేశా రు. బడా వ్యాపారవేత్తల కోసం తప్పుడు జీఎస్టీ అమలు చేసి ఉపాధి తగ్గించారు. యువతకు ఉపాధి కోసం మేము 23 విప్లవాత్మకమైన ఆలోచనలు చేశాం. ఉత్తరప్రదేశ్‌లోని గ్రాడ్యుయేట్లు, డిప్లొమా చేసినవారికి అప్రెంటిస్‌షిప్ హక్కును కల్పి స్తాం. యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తాం. కోట్లాది మంది యువతకు ఈ హక్కులు కల్పి స్తాం. పేపర్ లీకులు జరగకుండా చట్టం చేస్తాం' అని రాహుల్ గాంధీ తెలిపారు.ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ ప్రపంచంలోనే అతి పెద్ద దోపిడి పథకమని అన్నారు. అదే విధంగా అవినీతిలో ప్రధాని మోదీ ఒక ఛాంపియన్ అని మండిపడ్డారు. ప్రధాని స్క్రిప్ట్ ఆధారంగా ఇంటర్వ్యూలో మాట్లడారని ఎద్దేవా చేశారు. 'కొన్ని రోజుల కిత్రం ఓ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడారు. అందులో ఎన్నికల బాండ్ల గురించి ప్రస్తావించారు. ఎ?న్నికల బాండ్లు రాజకీయాల్లో పారదర్శకత కోసం తీసుకువచ్చామని సమర్థించుకున్నారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసింది. పారదర్శకత కోసమే అయితే బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు ఎందుకు దాచారు. ఏయే తేదీల్లో విరాళాలు అందజేశారో ఎందుకు దాచారు'అని రాహుల్ గాంధీ నిలదీశారు.

# జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

(మొదటిపేజీ తరువాయి)

అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రయాన్–3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక, జాబిల్లిపై భారతీయుడు అడుగుపెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతలపై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం అని వెల్లడించారు. భారత్ త్వరలో చేప ట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. 'దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్ట నున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజె క్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన అఇ20 క్రయోజనిక్ ఇంజి న్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందు కోసం ఎల్‌వీఎం–మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 3 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.

# సీపీఎంపై రాజ్‌నాథ్‌సింగ్ ఫైర్..

(మొదటిపేజీ తరువాయి)

పాకిస్తాన్, చైనా న్యూక్లియర్ బాంబులను కలిగి ఉన్నప్పుడు మనం వాటిని వదులుకుంటే ఎలా. సీపీఎం తీరు దేశ భద్రతతో ఆటలాడినట్లుంది. సీపీఎం హామీపై కాంగ్రెస్ పార్టీ వెంటనే తన వైఖరి వెల్లడించాలి'అని రాజ్‌నాథ్ డిమాండ్ చేశారు. సీపీఎం, కాంగ్రెస్ కలిసి కేంద్రంలో దోచుకోవాలని చూస్తున్నాయని, ఇది తాము జరగనివ్వబోమని రాజ్‌నాథ్ చెప్పారు. కాగా, కేరళలో ఏప్రిల్ 26న రెండో దశలో భాగంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# భారీ వర్షాల ఎఫెక్ట్..

(మొదటిపేజీ తరువాయి)

రోడ్లు, రైల్వే స్టేషన్‌లు, విమా నాశ్రయాలు.. ఇలా ప్రతి చోట వరద బీభత్సం సృష్టించింది. ఆ దేశ చరిత్రలో ఇదే అతిపెద్ద కుంభవృష్టి అని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.వరద నీరు భారీగా చేరడంతో రోడ్లపై కార్లు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. కార్లు సగం నీటితో మునిగిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమి స్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో వరద చేరి విమానాలరాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రన్‌వేపై మోకాలి లోతు నీరు ఉండటంతో ఇక్కడికి వచ్చే విమానాలనుని దారిమళ్లిస్తున్నారు.వర్షాల కార ణంగా దుబాయ్ నుంచి వచ్చేవి, వేళ్లే విమానాలు మిఒత్తం 500కి పైగా రద్దయ్యాయి. మరి కొన్నింటిని దారి మళ్లీంచారు. అత్యవసరమైతే తప్ప విమానాశ్రయానికి రావద్దని ప్రయా ణికులను అధికారులు హెచ్చరించారు కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ వీలైనంత త్వరగా ఎయిర్ పోర్టులో కార్యక లాపాలను పునరుద్ధరించడానికి తాము ప్రయత్నిస్తున్నట్లు దుబాయ్ విమా నాశ్రయ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. భారత్–దుబాయ్ మధ్య 28 విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు భార పౌర విమానాయనశాఖ తెలిపింది.వీటిలో భారత్ నుంచి దుబాయ్ వెళ్లేవి 15 కాగా, అక్కడి నుంచి వచ్చే 13 విమానాలను రద్దు చేసినట్లు తెలిపారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించారు.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# రామరాజ్యం స్థాపిద్దాం





(మొదటిపేజీ తరువాయి)

భావితరాల భవిష్యత్తు కోసం చేసే ధర్మ యుద్ధమని, ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగు తమ్ముళ్లు మాదిరిగా ప్రజలంతా టిడిపి, జనసేన, బిజెపి జెండాలను పట్టుకోవాలి అన్నారు. జనసేన టిడిపి, బిజెపి కలిసి మీ ముందుకు వచ్చాం, మా స్వార్థం కోసం కాదు అధికారం కోసం కాదు ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే మేమంతా కలిసి కట్టుగా ముందుకు వచ్చాం అని అన్నారు. టిడిపి జనసేన బిజెపిలో ఉమ్మడి కూటమితో రామరాజ్యాన్ని స్థాపిస్తామని, జగనాసురుని ఇంటికి పంపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని, దేశమంతా రాములోరి కళ్యాణం జరిపి రాష్ట్రం ప్రజలు బాగుండాలని కోరుకునే రోజునే త్వరలో రామరాజ్యాన్ని స్థాపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు జగన్ పరిపాలనపై నిప్పులు చెరిగారు రాష్ట్రంలో గత ఐదేళ్లుగా రాక్షసి పాలన కొనసాగుతుందని దుయ్య పట్టారు. పెడన నియోజకవర్గం లో ఉన్న స్థానిక సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ పెడనలో ఉన్న చేనేత రంగాన్ని ప్రోత్సహించింది తెలుగుదేశం హయాంలోనని, ఈ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేత ప్రోత్సాహకాలు అన్నీ కూడా నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. కృత్తివెన్ను బంటుమిల్లి మండలాలకు తాగునీటి



సాగునీరు సమస్య అధికంగా ఉందని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానికి ఒక ప్రణాళిక బద్ధంగా ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రజా గళం సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ త్వరలోనే రావణ రాజ్యం పోయి రామరాజ్యం వస్తుందని,ఈ ఐదు సంవత్సరాలు ఒక దుర్మార్గమైనటువంటి పాలనను ఈ రాష్ట్ర ప్రజలు చూశారని అతి త్వరలోనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంతే రోజు దగ్గరలోనే ఉంది అని ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు జనసేన టిడిపి బిజెపి కలిసి ఈ ధర్మ యుద్ధాన్ని చేస్తున్నామని జగన్మోహన్ రెడ్డి పెట్టే ప్రలోభాలకు లోను కాకుండా విజ్ఞతతో వ్యవహరించి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో మత్స్యకారులకు పవన్ కీలక హామీ ఇచ్చారు. మత్స్య సంపద పెంచేందుకు కేంద్రం త్వరలో చర్యలు చేపట్టబోతుందని తెలియజేసిన ఆయన కూటమి అధికారంలోకి రాగానే వీర ప్రాంతాలలో జెట్టీలను నిర్మిస్తామని హామీ ఇస్తూ ఉపాధి కల్పించే బాధ్యతను కూడా తాను తీసుకుంటానని ఈ సందర్భంలో మత్స్యకార సోదరులకు పవన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాల సవితోపాటు, పెడన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రచార వాహ నం పైనుంచి మాట్లాడడం జరిగింది.పెడన వీధులన్నీ జన సంద్రాన్ని తలపించాయి.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ..

(మొదటిపేజీ తరువాయి)

కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం.

# దూకుడు పెంచిన జనసేన

(మొదటిపేజీ తరువాయి)

అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేశారు. తొలి ఫారంను జనసేన కీలక నేత నాదేండ్ల మనోహర్, లోకం మాధవికి పవన్ అందజేశారు. తనతో సహా 20 మంది ఎమ్మెల్యే, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బి ఫారాలను పవన్ ఇచ్చారు. పాలకొండ నుంచి జయకృష్ణ వ్యక్తిగత కారణాలతో రాలేకపోయారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బీఫామ్‌లు అందజేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 21 అసెంబ్లీ, ఇద్దరు లోక్‌సభ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నాదెండ్ల మనోహర్‌కు బీఫామ్ అందజేశారు. తెదేపా, భాజ పాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండో పార్లమెంట్ సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ మాట్లా డుతూ... ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్‌నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలే దేవుళ్లు.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానానికి కృషి చేస్తాం. విద్య, ఉపాధి అవకాశాలు, అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తాం. వలసలు లేని, పస్తులు లేని వికసిత ఏపీ ఏర్పాటు మనందరి బాధ్యత. జనసేన, తెదేపా, భాజపా కూటమి గెలుపునకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం. అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి. అందరూ కలిసి పనిచేయాలి.. ప్రజల్లోకి వెళ్లాలి. వివాదాలకు తావులేకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పార్టీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడి యాతో మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు చాలా కీలకమని.. ప్రతిఒక్కరూ క్షేత్ర స్థాయిలో పర్యటనలు, ప్రచారం చేయాలన్నారు. ఈ ఐదేళ్లల్లో జరిగిన దాడులు, దారుణాలు ప్రజలకు వివరించాలన్నారు. పవన్ కల్యాణ్ మనపై నమ్మకంతో అవకాశం కల్పించారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రజలకు మనమేం చేస్తామో, ఏమి చేయగలమో వివరించాలన్నారు. బీజేపీ, టీడీపీ నేతలను కలుపుకుని విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు.

# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహరణతో ఈ పక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలం గాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు – ఏప్రిల్ 25. ఃనామినేషన్ల పరిశీలన – ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహరణ – ఏప్రిల్ 29, ఏపీ, తెలంగాణలో ఎన్నికలు – మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 2వ దశ ఎన్నికలు– ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు– మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 4వ దశ ఎన్నికలు– మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు– మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ 6వ దశ ఎన్నికలు– మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది. ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. 7వ దశ ఎన్నికలు– జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

# కళ్యాణం.. కమనీయం

(మొదటిపేజీ తరువాయి)

మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతా రామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పోదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి. కల్యాణోత్సవంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగను న్నది. కళ్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# బిజెపి విజయాన్ని ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి)

అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు' ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండి పడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యునిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు.




దర్శిలో జరిగిన జయహో బీ.సి సభలో పాల్గొన్న దర్శి శాసనసభ అభ్యర్థి డా.గొట్టిపాటి లక్ష్మి, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు మరియు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.సి. నాయకులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




శ్రీరామ నవమి సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గం కొమరోలు రోడ్ లో సీతా మహాలక్ష్మి కల్యాణ మండపంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరిపించిన ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి వారి సతీమణి చందన మరియు గిద్దలూరు శాసనసభ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి వారి సతీమణి పుష్పలీల పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డా.జె.వి.నారాయణ, కుప్పా రంగసాయి మరియు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు సర్వం సన్నద్ధం

**❍ ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ❍ ఆర్వో కార్యాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు ❍ రాజకీయ పార్టీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం ❍ పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఆర్వోలకు మూడురౌండ్ల ప్రత్యేక శిక్షణ ❍ ఎన్నికల సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇస్తున్నాం ❍ మీడియా సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**విజయవాడ లోక్‌సభ స్థానం తో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ జరగనుందని.. నామినేషన్, అఫిడవిట్ల సమర్పణలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని తమ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ల సమర్పణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లోక్‌సభ స్థానానికి సంబంధించిన ఫారం 2ఏ నామినేషన్ పేపర్, శాసనసభ స్థానానికి సంబంధించిన ఫారం 2బీ నామినేషన్ పేపర్‌లోని ప్రతి భాగం గురించి క్షుణ్నంగా వివరించా రు. పేరు రాయడంలోనూ, ఫొటోల సమర్పణకు సూచనలు చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా ఆర్వోల కార్యాలయాల్లోనూ, పార్లమెంటు స్థానానికి సంబంధించి కలెక్టరేట్‌లోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించ నున్నట్లు వివరించారు. అభ్యర్థితో కలుపుకొని మొత్తం అయిదుగురికి మాత్రమే ఆర్వో ఛాంబర్‌లోకి అనుమతి ఉంటుందన్నారు. ఈ నెల 26న నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని.. నామినేషన్ల ఉపసంహ రణకు ఈ నెల 29 వరకు గడువు ఉందని.. ఆ తర్వాత పోటీలో నిలిచిన అభ్యర్థులను ఫారం-7ఏ ద్వారా ప్రకటించ నున్నట్లు వివరిం చారు. జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీ లు, ఇతరులను పరిగణనలోకి తీసుకొని తెలుగు అక్షర క్రమంతో బ్యాలెట్‌లో అభ్యర్థుల పేర్లను ఉంచనున్నట్లు తెలిపారు. పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీచేసే అభ్యర్థి రూ.25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీచేసే అభ్యర్థి రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందని.. అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారైతే 50 శాతం మేర సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సరైన విధంగా నామినేషన్ పత్రాలు సమర్పించడంతో పాటు ఫారం 26 అఫిడవిట్ కూడా చాలా కీలకమని.. దీని సమర్పణలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. పాన్ వివరాలు, ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు స్థితి, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, నేరారోపణ కేసులు, చర, స్థిరాస్తుల తదితర వివరాలను పొందుపరచాల్సి ఉంటుందని తెలిపా రు. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థి రూ. 95 లక్షలు, శాసనసభకు పోటీచేసే అభ్యర్థి రూ. 40 లక్షల వరకు వ్యయం చేసేందుకు అనుమతి ఉందని.. నామినేషన్ దగ్గరి నుంచి వ్యయ నమోదు జరుగుతుందని వివరించారు. అభ్యర్థి నిర్వహించాల్సిన రోజువారీ ఖాతాలు, నగదు రిజిస్టర్, బ్యాంకు లావాదేవీల రిజిస్టర్‌ను నామినేష న్ సమయంలో అభ్యర్థికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి మే 11 వరకు మూడు సందర్భాల్లో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రముఖ వార్తా పత్రికలు, ఛానల్‌లో క్రిమినల్ యాంటిసిడెంట్స్‌ను పబ్లిష్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ డిల్లీరావు వివరించారు. సమావేశంలో నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్నంగా వివరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



బుధవారం ఉదయం తిరుమలలో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయక శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి.



# టిడిపితోనే యాదవుల సంక్షేమం సాధ్యం

**- కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**

**గన్నవరం,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే యాదవులకు మేలు జరిగిందని గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయవాడలో మండలంలోని ఎం.కన్వెన్షన్ సెంటర్‌లో బీసీ నాయకులు బచ్చుల బోసుబాబు, సర్నాల బాలాజీ ఆధ్వర్యంలో యాదవ సంఘీయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి టిడిపి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాల అందించిందని గుర్తు చేశారు. అలాగే ఎంతో మంది యాదవ సామాజికవర్గ సోదరులను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటినించి రాష్ట్రంలోయాదవులు టీడీపీకి అండగా వున్నారని అదే రీతిగా రానున్న ఎన్నికల్లో యాదవ సంఘీయులు అందరూ తెలుగుదేశం పార్టీ కుటమి అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. గన్నవరంలో తనకు అవకాశం ఇవ్వాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాచుల బోసు, ఉలాస శివ, తుపాకుల శివాలిలా, బిమ్మసాని అరుణ, బొప్పన హరికృష్ణ, గుడవల్లి నరసయ్య, కాటూరు శుభ్రంణ్యం, అంగిరేకుల గంగా, అంగిరేకుల మాధవ, కొంగనా రవి, గోగం శ్రీను, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రాయుడు, పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తాం

**-ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్**



**విజయవాడ,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక)**నియోజవర్గంలోని క్రైస్తవులకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ప్రచారంలో భాగంగా బెదేస్తా ఫుల్ గాస్పో మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన ఆదరణ కూడికకు సుజనా చౌదరితోపాటు ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. పాస్టర్ అప్పికట్ల జవహర్ క్రీస్తు సందేశాన్ని బోధించారు. సుజనా చౌదరి, కేశినేని శివనాద్ విజయాన్ని కాంక్షిస్తూ పాస్టర్ కాటూరి మోజెస్ ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. తాము అధికారంలోకి రాగానే క్రైస్తవుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, వారి పట్ల ఎన్డీఏ కూటమికి చిత్తశుద్ధి ఉందని సుజనా చౌదరి చెప్పారు. నియోజకవర్గ క్రైస్తవులందరూ తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీ కార్పొరేషన్ విభజించి క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కేశినేని శివనాద్ చిన్ని చెప్పారు. చర్చిల నిర్మాణానికి సహకరించి పాస్టర్లు గౌరవ వేతనం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అట్టడుగు వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమం అందించేలా కృషి చేస్తామని, ఎంపీగా తనను ఎమ్మెల్యేగా సుజనా చౌదరిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# వాడవాడలా సీతారాముల కళ్యాణం వేడుకలు

**శ్రీనాగసాయిబాబా మందిరంలో సీతారాముల కళ్యాణ వేడుకలు**



**గవర్నర్పేట, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని రామమందిరాల్లో మర్యాద పురుసోత్తముడైన శ్రీరాముని పూజించేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.43 గంటల మధ్య కాలంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లెనిన్ సెంటర్లోని ఓం శ్రీషిర్డి నాగసాయి బాబా-నాగమనసాదేవి మందిరంలో చిన్న పీటవేసి పసుపు చామంతి పూలు పరిచి, లక్షలాది పూలతో రామదర్బార్ పటాన్ని ప్రతిష్ఠించారు. భక్తులు శ్రీసీతారాములకు పసుపు వస్త్రాలు సమర్పించారు. శ్రీరాముడికి పంచామృతం, కుంకుమపూవు, పాలు, గంగాజలంతో అభిషేకం, భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు. రామచరిత మానస్, శ్రీరామ రక్షా స్తో త్రాన్ని పఠించారు.మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో శ్రీరామునికి ఇష్టమైన వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**కేశినేని శివనాథ్‌ను కలిసిన ఇంటలెక్చువల్ ఫారం కమిటీ సభ్యులు**



**విజయవాడ,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**జగన్ పాలనలో తిరోగమనం గమనం పెట్టిన అభివృద్ధి... తిరిగి పురోగమన వైపు పయనించాలంటే చంద్రబాబుతోనే సాధ్యం ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు విజయవాడ పశ్చిమ ఇంటలెక్చువల్ ఫారం కమిటీ వారు కృషి చేయాలని టిడిపి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురు నానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో శ్రీరామనవమి సందర్భంగా కేశినేని శివనాథ్‌ను విజయవాడ పశ్చిమ ఇంటలెక్చువల్ ఫారం కమిటీ వారు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివనాథ్ ను సత్కరించారు. ఈ సందర్భంగా కాసేపు ప్రస్తుత రాజకీయాలపై వీరితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి రమేష్, రామపిళ్ళ శ్రీనివాస్, సముద్రాల ప్రసాద్, కామందుల నరసింహారావు, గూడాల శ్రీనివాస్, పిళ్ల విజయ్ కుమార్, పీతా బుజ్జి, లింగిపల్లి రామకృష్ణ, షేక్ తాజుద్దీన్ పాల్గొన్నారు.

# నందిగామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివ నాథ్ (చిన్ని)**
**వైసిపి వీడి టిడిపిలో చేరిన నన్నపనేని సాంబశివరావు**
**నన్నపనేనికి మద్దతుకి నిలిచిన వై.సి.పి కార్యకర్తలు**



**కంచికచర్ల,ఏప్రిల్17(ఆంధ్రపత్రిక):**రాష్ట్ర ప్రజలతో పాటు, నందిగామ ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు. అందుకే వై.సి.పి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ వీడి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారు. నందిగామలో పది రోజుల నుంచి వై.సి.పి నుంచి తెలుగు దేశం పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయని టిడిపి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం పార్టీ కార్యాలయంలో వై.సి.పి నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేశినేని శివనాథ్, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి సౌమ్య ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ వై.సి.పి నాయకుడు నన్నపనేని సాంబశివరావు తన అనుచరులతో పెద్ద సంఖ్యలో చేరారు. వీరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వా నించారు. సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడే కొద్ది జగన్ కుయుక్తులు పన్నుతున్నాడు. చాలా జాగ్రత్త ఉండాలన్నరు.. రాష్ట్రంలో ఎన్డీయే హావా మొదలైందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది. వంద శాతం చంద్రబాబు ముఖ్య మంత్రి అవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ జగన్ పాలన నుంచి విముక్తి పొందాలని కోరుకుంటున్నారనీ చెప్పారు. ఇక ఈనెల 19వ తేదీ ఉదయం విజయవాడలో తను నామినేషన్ వేయబోతున్నట్లు చెప్పారు, అలాగే తంగి రాల సౌమ్య నామినేషన్ 22వ తేది వేస్తారని వెల్లడించారు. నామినేషన్స్ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాయుడు సతీష్, టి.డి. పి, బి.జె.పి., జనసెన నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com